1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
సోమవారం జనవరి 27, 2025 www.navatelangana.com

ఏపీఎం నరహరికి ఉత్తమ అవార్డు



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మండల అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ బి.నరహరి ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన రిపబ్లిక్ దినోత్సవం వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. అనంతరం ఆయన నకిరేకల్‌లో విలేకర్లతో మాట్లాడుతూ 23 ఏండ్ల నుండి గ్రామీణా పేదరిక నిర్మూలన కార్యక్రమం లో పని చేస్తు ప్రభుత్వం అందించే ఫలాలను అట్టడుగు వర్గాల స్థితి గతులను మెరుగు పరుస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గతంలో గుర్రంపోడు, అనుముల, కనగల్లు మండలాలో విధులు నిర్వర్తించానన్నారు. కనగల్ మండలంలో ప్యాడి మార్కెట్లు ఎక్కువగా ప్రారంభించి గ్రామ సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసి సన్న, చిన్న కారు రైతులకు పంట గిట్టుబాటు ధర కల్పించినందుకుగాను 2017 స్వాతంత్ర దినోత్సవ వేడుకలో ఉత్తమ అవార్డు అందుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం డీఆర్డీఏ పీడీ శేఖర్ రెడ్డి డైరెక్షన్‌లో పనిచేస్తూ జిల్లా నుండి అమలయ్యే ప్రాజెక్టు పనులను అట్టడుగుస్థాయికి తీసుకెళ్లి అన్ని రంగాలలో అమలు చేసినందుకు తనకు మొదటి ర్యాంకు కల్పించిన జిల్లా స్థాయి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

చిత్రలేఖన పోటీ విజేతలకు బహుమతులు

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్‌కి లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వినూత్నంగా చిత్రలేఖన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించింది. స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని సంక్రాంతి సెలవుల్లో జనవరి 13, 14 తేదీలలో ఇంటి దగ్గరే డ్రాయింగ్ వేసి వాట్సాప్ చేయాలని గెలుపొందిన వారికి బహుమతులు అందిస్తామని పోటీ నిర్వహించారు. లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ 445 మంది విద్యార్థులు డ్రాయింగ్ వేసి వాట్సాప్ చేశారని ఉత్తమంగా ఉన్న 40 మంది విద్యార్థులకు ఆదివారం మిని స్టేడియంలో బహుమతులు అందజేశారు. పిల్లల్ని చిన్నతనం నుండే ప్రోత్సహించాలని చిత్రలేఖన పోటీలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మదేవర నరేష్, కర్నాటి నరేష్, అనిల్ పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వం-ప్రజల ప్రభుత్వం

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-కేతెపల్లి



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు చేయబడుతున్నాయని, ఇది ప్రజా ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఆదివారం కేతెపల్లి మండలంలోని ఇప్పలగూడెం గ్రామంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మక పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలు లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి పేదలకు ఇండ్లను ఇచ్చారని, నేడు సీఎం ఆధ్వర్యంలో మరల పేదలకు ఇందిరమ్మ ఇండ్లను ఇస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ గుత్తా మంజుల, తహసీల్దార్ ఎస్.మధుసూదన్‌రెడ్డి మండల ప్రత్యేక అధికారి జే .హరీష్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీఓ నాగలక్ష్మి, బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పూజర్ల శంభయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్ యాదవ్ మాజీ సర్పంచ్ ఎడ్ల పార్వతమ్మ, మాజీ ఎంపీటీసీ సభ్యులు బొజ్జ సుందర్, ఎడ్ల సంధ్య, నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎస్‌కెలతీఫ్, బయ్య ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు గుప్తా మాధవరెడ్డి,ఎడ్ల ప్రవీణ్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ : మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్స వేడుకలను ఆదివారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డీఎస్పీ కార్యాలయంలో రాజశేఖర్‌రాజు, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ ఎండి.యూసుఫ్, ఎంపీడీవో కార్యాలయంలో శేషగిరిశర్మ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హరిబాబు, పోలీస్ స్టేషన్లలో సీఐలు, కోర్టులో న్యాయమూర్తులు, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా వేములపల్లి, మాడ్గులపల్లి, మిర్యాలగూడ, అడవిదేవులపల్లి మండలాల్లో ఆయా గ్రామపంచాయతీల వద్ద పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఎగురవేశారు.

భారత రాజ్యాంగం అందరికి సమాన హక్కులు కల్పించిందని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ఆదివారం పట్టణంలోని రెడ్డికాలనీలోగల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఐదు సంవత్సరాల తమ పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలరులను శాలువాలతో, పూలమాలలతో ఘనగా సన్మానిచారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, దుర్గంపూడి నారాయణరెడ్డి, బైరం సంపత్, యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, కుందూరు వీరకోటిరెడ్డి, జొన్నలగడ్డ రంగారెడ్డి, మట్టపల్లి సైదులుయాదవ్, నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, పాలుట్ల బాబయ్య, ధనావత్ బాలాజీనాయక్, ఆంగోతు లలితహాతీరాంనాయక్, మగ్దుంపాషా, ఇలియాస్‌ఖాన్, కోటేశ్వర్‌రావు, రవినాయక్, షోయబ్, పెండ్యాల పద్మ పాల్గొన్నారు.

బకల్వాడిలో..

విద్యార్థులు రాజ్యాంగ లక్ష్యాలను తెలుసుకోవాలని సబ్ కలెక్టర్ అమిత్ నారాయన్ అన్నారు. పట్టణంలోని బకల్వాడిలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా విద్యార్థులు పౌరులు అందరూ ఆ రాజ్యాంగ లక్ష్యాల రూపకల్పనలో బాబాసాహెబ్ అంబేద్కర్ కలలుగన్న ఆశయాలను సాధించడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. మిర్యాలగూడ డీఎస్పి రాజశేఖర్ రాజు మాట్లాడుతూ ఎన్సీసీ విద్యార్థుల గౌరవ వందనం స్వీకరిస్తూ విద్యార్థులు ఎన్సిసిలో చేరడం వల్ల క్రమశిక్షణపడుతుందని శారీరక మానసిక ఎదుగుదలకు దోహదపడుతుందని అభినందించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక క్రీడారంగా వ్యాసరచన భక్తులతో పోటీల్లో గెలుపొందిన విద్యార్థుల విద్యార్థులకు పాఠశాల సహోపాధ్యాయులు కస్తూరి ప్రభాకర్ అందించిన 25 వేల ఆర్థిక సహకారంతో దాదా 300 మంది విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు మాధవి, శ్రీనివాసరావు, మక్లా నాయక్, అజ్మత్ ఖాన్, వెంకయ్య పీడీ,సైదులు, శ్రీనివాస్ రెడ్డి తదితరుల పాల్గొన్నారు.

క్లాక్‌టవర్ : నల్లగొండ పట్టణంలోని పెద్ద గడియారం సెంటర్‌లో ఆటో డ్రైవర్స్ ఓనర్స్ వర్కర్స్ యూనియన్ గణతంత్ర దినోత్సవం జెండా ఆవిష్కరణ నల్లగొండ నియన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం జెండా ఆవిష్కరణ నల్లగొండ పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ జెండాను ఆవిష్కరించారు. సీట్లు పంచి సంబురాలు చేసుకున్నారు కార్యక్రమంలో బీఆర్‌టీయూ నల్గొండ జిల్లా అధ్యక్షులు కలగోని యాదగిరి, గుంత వెంకన్న, చోటు, ఈదుల వెంకన్న, బైరు సత్తయ్య, హనుమంతునాయక్, బైరు విజయ్ ,వెంకన్న, సేటు వజ్రయ్య, శంకర్, కేశవులు, మహమూద్, గుంటూరు సాగర్, రాంబాబు, రాంబాబు, గొలుసు శంకర్, కొత్త ఆంజనేయులు, రామ్మూర్తి నగర్ సైదులు ,గోలి సైదులు పాల్గొన్నారు.

అదేవిధంగా యూనియన్ టీఎంఎస్‌ఆర్‌యూ ఆధ్వర్యంలో జనవరి 26, 2025 వ తేదీన 76 వ గణతంత్ర దినోత్సవంలో భాగంగా జిల్లా సంఘంఅధ్యక్షుడు చేరిపల్లి నిరంజన్ అధ్యక్షతన టీఎంఎస్‌ఆర్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ .రాజుభట్ జెండాను ఆవిష్కరించారు.వారి వార్షిక జనరల్ బాడీ సమావేశాలు నల్గొండ పట్టణంలోని సీఐటీయూ భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రెసెంటేటివ్స్ యూనియన్ ,జిల్లా సంఘం రాష్ట్ర కార్య వర్గ సభ్యులు కోటా సుధాకర్ , సోమా స్వామి ఆధ్వర్యంలో తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్ యూనియన్ ,నల్గొండ వార్షిక నివేదిక సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సభలో కార్యదర్శి రవికుమార్ గారు తన యొక్క నివేదికను కోశాధి కారి పోలా రమేష్ తన యొక్క కోశాధికారి నివేదికను, కొన్ని తీర్మానాలు ఆల్బర్ట్ డేవిడ్, వ్యాల్లేస్, సనోఫి ఫార్మా కంపెనీ ల వ్యతిరేఖ విధానాలపై ,తీర్మానాలపై మద్దతు తెలియచేయడం జరిగింది. నూతన కార్యవర్గం సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య వర్గ సభ్యుడి చేరిపల్లి నిరంజన్, నల్గొండ సబ్ యూనిట్ సెక్రెటరీ సోమా స్వామి, అధ్యక్షుడు పాల్వాయి హరిప్రసాద్, కోశాధికారి గుడిపాటిఅనుదీప్, ఉప కార్యదర్శులుగా పోలిశెట్టి జీవన్, మధుసూదన్, ఉపాధ్యక్షులు చందుగౌడ్, సీహెచ్ శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు ,నాగరాజు , అనిల్, మహేష్, నరేంద్ర నేత , జిల్లా మధు, ఉమాశంకర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చిట్యాల: చిట్యాల మండలంలోని అన్ని గ్రామాలలో 76వ గణతంత్ర దినోత్సవంసందర్భంగా అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాలపై ఆదివారం జాతీయ జెండాలను ఆవిష్కరించారు. పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వీరేందర్,పోలీస్‌స్టేషన్‌లో సీఐ కె నాగరాజు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కృష్ణానాయక్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జయలక్ష్మి మార్కెట్ కార్యాలయం ముందు మార్కెట్ చైర్మన్ నర్రా వినోద మోహన్‌రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, కాంగ్రెస్ ఆధ్వర్యంలో కనకదుర్గ సెంటర్ వద్ద కాంగ్రెస్ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్యయాదవ్, నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో గుండెబోయిన సైదులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాలలో మున్సిపల్‌చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కౌన్సిలర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చండూరు : రైతు భరోసా ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని చండూర్ స్పెషల్ ఆఫీసర్ రామకృష్ణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన ఈ 4 పథకాల అమలులో భాగంగా ఆయన మండలంలోని ఉడతలపల్లి గ్రామంలో ఈ 4 పథకాల కింద లబ్ధిదారులకు అందజేశారు. ఉడతలపల్లి గ్రామంలో ఇండ్లు 193 మంది లబ్దిదారులు, రేషన్ కార్డులు 44, అదనంగా ఆడ్ చేసినవి 163, ఇందిరమ్మ రైతు ఆత్మీయ భరోసా 13 మంది, రైతు భరోసా 919 మంది లబ్దిదారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో చండూర్ ఆర్డీవో శ్రీదేవి,ఎంపీడీవో రామ్ రెడ్డి, తాసిల్దార్ దశరథ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొరిమి ఓంకారం, సుజావుద్దీన్, సాపిడి రాములు, అబ్బనబోయిన లింగయ్య, పోల వెంకటరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

పైలట్ ప్రాజెక్టు కింద ఉడతలపల్లి గ్రామాన్ని ఎంపీగా చేసినందుకుగాను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాలాభిషేకం చేశారు.

అదేవిధంగా స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో శ్రీదేవి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రామిరెడ్డి, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ దశరథ, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మున్వర్ అలీ,ప్రెస్ క్లబ్ భవనం వద్ద మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ వెంకటయ్య రైతు సేవ సహకార సంఘం లో సింగిల్ విండో చైర్మన్ కోడి సుష్మా వెంకన్న, ఈవో కార్యాలయంలో ఏవో చందన, ఐ పి కే పి కార్యాలయం వద్ద ఏపీఎం పుల్లయ్య గ్రంథాలయంలో పాలకుడు యుగంధర్,స్థానిక సన్‌షైన్ హైస్కూల్‌లో కరస్పాండెంట్ కోడి వెంకన్న, గాంధీజీ స్కూల్‌లో కరెస్పాండెంట్, జిల్లా ట్రస్మాధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసులు, గీతా విద్యాలయంలో కరస్పాండెంట్ పోలోజు నరసింహచారి, కృష్ణవేణి స్కూల్‌లో డైరెక్టర్ చంద్రశేఖర్, స్థానిక చౌరస్తాలో ఇందిరాగాంధీ వద్ద కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్, ఆయా గ్రామ పంచాయతీలలో గ్రామ సెక్రెటరీలు, ప్రవేట్ సంస్థలలో, స్వచ్ఛంద సంస్థల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, వివిధ పార్టీల నాయకులు దోటీ వెంకటేష్ యాదవ్, డాక్టర్ కోడి శ్రీనివాసులు, నల్లగంటి మల్లేష్, గండూరి జనార్దన్, భూతరాజు దశరథ, మాజీ కౌన్సిలర్లు మాజీ ఎంపీటీసీ లు, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో రాణించాలి

- కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందించాలి
- యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు మందుల సైదులు



నవతెలంగాణ-మునుగోడు

విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో పట్టుదలతో రన్నించి పాఠశాలకు మంచి గుర్తింపులు తీసుకురావాలని జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు మందుల సైదులు అన్నారు . ఆదివారం మండలంలోని కొరటికల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించిన క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు మండల, జిల్లా స్థాయిలో నిర్వహించే క్రీడా, పోటీపరీక్షలలో పాల్గొనేందుకు తమ వంతు ఎల్లప్పుడూ సహకారం ఉంటుందని తెలిపారు. పదవ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత ఫలితాలు సాధించే విధంగా విద్యార్థులు కష్టపడి చదవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మాజీ చైర్మెన్ దండు లింగస్వామి, మందుల పాండు, ప్రధాన ఉపాధ్యాయులు మల్లేశం , మందుల అంజయ్య, పాఠశాల చైర్మెన్ జయశ్రీ, ఎల్లంకి రమేష్ , అయితగోని నగేష్, బొడ్డుపల్లి సందీప్, అద్దంకి రామలింగం, బొల్లం శ్రీను, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

వేడుకలా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



- ఉపాధ్యాయులకు ఘన సన్మానం
- సాంస్కృతిక నృత్యాలతో అలరించిన పూర్వ విద్యార్థులు

నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాల 2008-09 సంవత్సరం పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం స్థానిక మల్లిఖార్జున ఫంక్షన్‌హాల్లో ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా సంక్రాంతి శోభ ఉట్టిపడేలా చదువుల తల్లి సరస్వతి దేవీ జ్యోతి ప్రజ్వలన చేసి జరుపుకున్నారు. యోగ క్షేమాలను అడిగి తెలుసుకొని చిన్నానాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఆనాటి గురువులను ఘనంగా సన్మానించారు. నాటి మధుర జ్ఞాపకాలు అనుభూతులు మధురం, స్నేహపు మధురానుభవాలు మధురం,ఈ కలయిక మధురం, అంటూ పూర్వపు విద్యార్థులు గెట్ టూ గెదర్ నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మరపురాని మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. దాదాపు 16 సంవత్సరాల కలిసిన ఈ ఆత్మీయ వేడకలో బావోద్వేగ సన్నివేశాలు కనిపించాయి. ఈ సందర్భంగా అందరూ నాటి-నేటి సంగతుల్ని పంచుకున్నారు. గాఢంగా అల్లుకున్న స్నేహబంధాన్ని పంచుకుని సంతోషంతో ఉప్పొంగిపోయారు. తాము ఈ స్థానంలో ఉన్నామంటే గురువుల పుణ్యమే అని చెప్పుకొచ్చారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువుల్ని కార్యక్రమానికి ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. వ్యాపారవేత్తలు, డాక్టర్లు, ఇంజనీర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, ఇలా వివిధ రంగాల్లో స్థిరపడిన 50 మందికి పైగా విద్యార్థులు ఈ ఆత్మీయం సమ్మేళనంలో పాల్గొన్నారు. సంస్కారం, చదువు నేర్పిన ఈ స్కూల్‌ను,ఉపాధ్యాయులను ఎన్నిటికి మరువమన్నారు. ఎన్నో ఏళ్ల నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ.. అందరూ చక్కటి సాయంత్రాన్ని గడిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మీరు ఎక్కడ వున్న, ఏ స్థితిలో వున్న మీస్నేహబంధం చివరివరకు వుండాలని అన్నారు. మనకు జన్మనిచ్చి, చదివించి, ఉద్యోగం, కల్పించిన, మిమ్మల్ని ఈ స్థితిలో ఉంచిన తల్లి దండ్రులకు మీరు ఎంత సేవా చేసిన ఆది తక్కువే అని తెలిపారు. అదిశగా మీరు అడుగులు వేసి సమాజం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. మీ విద్యార్థులలో ఎవరికైనా ఆపద వస్తే అతనికి అందరూ కలిసి సహాయం అందించాలని సూచించారు. అనంతరం పూర్వ విద్యార్థుల డ్యాన్సులు అలరించాయి. ఈ కార్యక్రమంలో అలనాటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూన్‌రెడ్డీ రాంరెడ్డి, పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి మునిరెడ్డీ, ఇరుమాది పాపిరెడ్డి, తెలుగు ఉపాధ్యాయులు మూలశేఖర్ రెడ్డీ, ఉపాధ్యాయులు గుంటుక రామాంజి రెడ్డీ, కర్నాటి లక్ష్మారెడ్డీ, ఇరుమాది శ్రీనివాస్ రెడ్డీ, కత్తి శ్రీనివాస్ రెడ్డీ, ఇరుమాది మోహన్రెడ్డీ, నాగేంద్రమ్మ, రాజు పాల్గొన్నారు.

నల్లబెల్లం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని మర్రిగూడ మండలం అజిలాపురం గ్రామానికి చెందిన మెగావత్ కిరణ్ కుమార్ అనే వ్యక్తి ఆల్టో కారులో 90 కిలోల నల్ల బెల్లం, ఐదు కిలోల పట్టిక, మూడు లీటర్ల నాటు సార సరఫరా చేస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు అజిలాపురం గ్రామ శివారులో అతనిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి, కారు సీజ్ చేశామని ఎక్సైజ్ ఎస్ఐ సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది నాగరాజు, అశోక్, జానీ, నాగేశ్వర్ పాల్గొన్నారు.

విద్యార్థులు భావిభారత పౌరులుగా ఎదగాలి

- యువజన నాయకులు వల్లాంల సంతోష్‌యాదవ్

నవతెలంగాణ-మర్రిగూడ



విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని భావి భారత పౌరులుగా ఎదగాలని మండలంలోని ఎరగండ్లపల్లి గ్రామానికి చెందిన యువజన నాయకులు,సామాజిక కార్యకర్త వల్లంల సంతోష్ యాదవ్ అన్నారు.ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎరగండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 60 మంది విద్యార్థులకు 60 వేల రూపాయల తన సొంత ఖర్చులతో స్పోర్ట్స్ షూస్,డ్రెస్ అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. భవిష్యత్తులో ఎరగండ్లపల్లి హై స్కూల్ ను రెసిడెన్షియల్ పాఠశాలగా మార్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుల బృందం సంతోష్ యాదవ్ ను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



నవతెలంగాణ-నిడమనూరు

అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తహసీల్దార్ జంగాల కృష్ణయ్య అన్నారు. ఆదివారం మండలంలోని తుమ్మడం గ్రామంలో ప్రజాపాలనా కార్యక్రమంలో భాగంగా 370మందికి ఇందిరమ్మ ఇండ్లు 45మందికి ఆత్మీయ భరోసా 3299మందికి రైతు భరోసా 143 రేషన్ కార్డులు కింద 5కోట్ల 45లక్షల వ్యయం గల ప్రొసీడింగ్ పత్రాలను లబ్దిదారులకు అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన పథకాలు నిరంతరం కొనసాగుతాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. మండల ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ వెంకటేశం మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం మండల వ్యవసాయధికారి ముని కృష్ణయ్య శ్రీనయ్య పంచాయతీ కార్యదర్శి గంగుల లింగయ్య పాల్గొన్నారు.

ఉత్తమ తహసీల్దార్‌గా మధుసూదన్‌రెడ్డి

నవతెలంగాణ-కేతెపల్లి



మండల తహసీల్దార్ ఎస్.మధుసూదన్ రెడ్డికి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం ఉత్తమ తహసీల్దార్ అవార్డును కలెక్టర్ ఇలా త్రిపాఠి అందజేశారు. మధుసూదన్‌రెడ్డికి ఉత్తమ అవార్డు రావడంతో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు అభినందనలు తెలియజేశారు.

ఉత్తమ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అవార్డు అందుకున్న తరుణ్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాల యంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న కొండ తరుణ్ 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ రెవెన్యూ ఇన్ స్పెక్టర్‌గా కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతుల మీదుగా నల్లగొండ పరేడ్ గ్రౌండ్స్‌లో ఆదివారం అందుకున్నారు.

దాతల సహకారం అభినందనీయం

నవతెలంగాణ-పెద్దవూర



దాతల సహకారం అభినందనీయమని విద్యార్థులకు టైలు, బెల్టులు, బ్యాడ్జీలు అందించినందుకు వారిని ఎప్పటికి గుర్తుంచుకుంటామని మండల విద్యాధికారి తరి రాము అన్నారు. బుధవారం మండలంలోని పర్వేదుల ప్రాథమిక పాఠశాలలో గ్రామ మాజీ సర్పంచ్ దండ మనోహర్ రెడ్డీ, రూ. 25 వేలతో 50 మంది విద్యార్థులకు ఉచితంగా అందించిన టైలు, బెల్టు, బ్యాడ్జిలు అందించి మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి బాగా చదివి పాఠశాలకు, తల్లి దండ్రులకు, దాతలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకరావాలని సూచించారు. దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సహాయ సహరాలు అందించాలని కోరారు. అనంతరం అనంతరం ధాతను, ఎంఈఓలను ఉపాధ్యాయులు ఘన సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు ఇంద్రగంటి వెంకటయ్య, ప్రదానోధ్యాయులు దండ వీరారెడ్డీ పాల్గొన్నారు.

పేదవారి కళ్ళల్లో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-చిట్యాల



ఇండ్లు లేని ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేసి పేదవారి కళ్ళల్లో ఆనందం చూడటమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు .రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలను చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ పథకాలను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లను ఇచ్చిందని ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లను ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం లబ్దిదారులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ నర్రా వినోద మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



నవతెలంగాణ-నకిరేకల్

రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం అఖిలభారత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జ్వాల వెంకటేశ్వర్లు, అంబటి చిరంజీవి మాట్లాడుతూ రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని ఢిల్లీలో సంవత్సరం పాటు రైతులు ఢిల్లీ నగరాన్ని చుట్టుముట్టి ఆందోళనలు నిర్వహించారని, ఈ సందర్భంగా రైతులకు మోడీ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని, ఆ హామీలను ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. అధికారంలోనికి ఏ పార్టీ వచ్చిన రైతుల సమస్యలు పెండింగ్ లోనే ఉన్నాయన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు-కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సిలువేరు జానయ్య, గజ్జి రవి, బీరెడ్డి సత్తిరెడ్డి, రావుల లింగయ్య, అంబటి నర్సయ్య, చెరుకు సైదులు, పుట్ట సత్తయ్య, బూడుగు సత్తయ్య, బొల్లెపల్లి వెంకన్న, ఏమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నాంపల్లి



10వ తరగతి వార్షిక పరీక్షలు సమీ పిస్తుండటంతో నాంపల్లి మండల కేం ద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రతిరోజు సాయంకాలం అదనపు క్లాసులు నిర్వహించడం జరుగుతుంది. ఆదివారం పాఠశాలలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న నాంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి పాఠశాల నుండి పదవ తరగతి పరీక్షలు రాయడం కోసం సిద్ధమవుతున్న విద్యార్థులకు స్నాక్స్ అందించడం కోసం రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఉత్తమ ఫలితాలను సాధిస్తారన్నారు. విద్యార్థులకు డ్రై ఫ్రూట్స్, ఫ్రూట్స్ అందించాలనే ఆలోచనతో తన వంతు సహాయం అందజేశానని భవిష్యత్తులో కూడా అవసరమైన మేరకు తన సహాయ సహకారాలు విద్యార్థులకు అందిస్తానన్నారు.



నల్లగొండ జిల్లా సమగ్రాభివృద్ధే లక్ష్యం

- 76వ భారత గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నల్గొండ జిల్లా సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి పేర్కొన్నారు.76వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.పోలీసు గౌరవవందనాన్ని స్వీకరించారు .ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి ఇచ్చిన సందేశంలో ఆమె మాట్లాడుతూ నల్గొండ జిల్లా అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చేపడుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. రాష్ట్ర రోడ్డు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లాలోని శాసనసభ్యులు, ప్రజలు ,ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలందరి సహకారంతో జిల్లా అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ శాఖలు వారి అభివృద్ధిని తెలిపే విధంగా శకటాలను ప్రదర్శించారు.అంతేకాక పాఠశాల విద్యార్థులు సంస్కృతి క కార్యక్రమాలను నిర్వహించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు ప్రశంస పత్రాలు మెమొంటోలను అందజేశారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.

555 అడుగులకు సాగర్ నీటిమట్టం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం రోజురోజుకు తగ్గుముఖం పడుతోంది. సాగర్ జలాశయ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ఆదివారం నాటికి 555 అడుగులకు తగ్గింది. కుడి ఎడమ కాలువల ద్వారా నీటి విడుదల కొనసాగుతూ ఉండడంతో సాగర్ జలాశయ నీటిమట్టం రోజురోజుకు తగ్గుతూ వస్తుంది. శ్రీశైలం నుండి నాగార్జునసాగరకు గత కొన్ని రోజులుగా ఎటువంటి నీరు వచ్చి చేరటం లేదు. నాగార్జునసాగర్ జలాశయం నుండి కుడి కాలువ ద్వారా 9,567 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 7,272 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బిసి ద్వారా 2,200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

అందరికీ ప్రభుత్వ పథకాలు: ఎమ్మెల్యే పద్మావతి



నవతెలంగాణ-మునగాల

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ పథకాలు అందిస్తామని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి అన్నారు. ఆదివారం పైలెట్ గ్రామంగా ఎంపిక చేసిన తాడువాయిలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిర మ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డు లు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి కచ్చితం గా మంజూరు చేస్తామని చెప్పా రు.తాడువాయి గ్రామ రెవిన్యూ పరిధిలో 1092 మంది రైతులకు రైతు భరోసా పథకం ద్వారా ఎక రానికి 12000 చొప్పున కోటి 65 లక్షలు రైతుల ఖాతాలలో జమచే శామని తెలిపారు.ఇంకా109 లబ్ధి దారులను ఇందిరమ్మ ఆత్మీయ భ రోసా పథకం అర్హులుగా ప్రకటిం చారు.243 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు మంజూరు చేశారు 121 మంది లబ్ధిదారులకు ఇంది రమ్మ ఇండ్లను మంజూరు చేసి పత్రాలను అందజేశారు.

పరిశ్రమ అభివృద్ధిలో కార్మికులదే కీలకపాత్ర



నవతెలంగాణ-మఠంపల్లి

నాలుగు దశాబ్దాలుగా సాగర్ సిమెంట్ పరిశ్రమ అభివృద్ధిలో కార్మికులదే కీలకపాత్రఅని పరిశ్రమ ఎండి సమ్మిడి ఆనందరెడ్డి అన్నారు. పరిశ్రమ స్థాపించి 44 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా పరిశ్రమలో రిపబ్లిక్‌డే సందర్భంగా 50 మీటర్ల ఎత్తు జాతీయ జెండాను నూతనంగా నిర్మించిన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పరిశ్రమ వ్యవస్థాపకులు సమ్మిడి వీరారెడ్డి చిత్రపటానికి పూలమాలవేశం నివాళులు అర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో పరిశ్రమలు కష్టాలు నడుస్తున్నాయని రానున్న రెండు సంవత్సరాలులో కష్టాలు నుంచి బయటపడి లాభాల్లో లోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పరిశ్రమలో వేలాది పరిశ్రమలో ప్రత్యక్షంగా,పరోక్షంగా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు పొందుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో హెడ్ ఆఫీస్ సీనియర్ అధికారి మోహన్ రెడ్డి, పరిశ్రమ సీనియర్ వైఎస్ ప్రెసిడెంట్ ఎంవి రమణమూర్తి,అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ సుబ్రహ్మణ్యం. పరిశ్రమ అధికారులు ఆనందరెడ్డి, తూడి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

- పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జెండా ఆవిష్కరించిన కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్
- ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు







నవతెలంగాణ-సూర్యాపేట

ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. ఆదివారం స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్‌తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ వేడుకలలో భాగంగా కలెక్టర్ పోలీస్ వారిచే గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ఆయన ప్రజలను ఉదేశించి ప్రసంగించారు. డా. బీఆర్.అంబేడ్కర్ సారధ్యంలో భారత రాజ్యాంగం 1950, జనవరి 26న అమలులోకి తెచ్చుకున్నామని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం వివిధ వర్గాలకు, ముఖ్యంగా సమాజంలోని అణగారిన, అణచివేతకు గురైన వర్గాలకు ప్రయోజనం చేకూర్చిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల బంగారు భవిష్యత్తు కోసం అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో ప్రథమ స్థానంలో తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే ప్రక్రియలో భాగంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఈ నాలుగు పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. దరఖాస్తులను పరిశీలించి అర్హులందరిని అదనపు కుటుంబ సభ్యులుగా చేర్చడంతో పాటు కొత్త రేషన్ కార్డులను జారీ చేయడం జరుగుతుందని ఇది నిరంతరం జరిగే ప్రక్రియ అని పేర్కొన్నారు. నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున ఇల్లు లేని నిరుపేదలకు వారి స్వంత స్థలంలో ఇల్లు నిర్మించుకొనుటకు ఐదు లక్షల ఆర్థిక సహాయం చేయుటకు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశ పెట్టిందని చెప్పారు. మహా లక్ష్మి పథకం క్రింద ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని ఇప్పటి వరకు జిల్లాలో 2 కోట్ల 16 లక్షల ఉచిత ప్రయాణాలకు గాను మహిళలకు 115 కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని తెలిపారు. మహాలక్ష్మి పథకం క్రింద 500 రూపాయలకే వంటగ్యాస్ సిలిండర్ అందించే కార్యక్రమాన్ని ప్రారంభించిందని చెప్పారు.జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం ఒక లక్ష 45 వేల లబ్దిదారులకు 4 లక్షల 52 వేల సిలిండర్లు ఇవ్వగా ప్రభుత్వం నుండి 13 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ అన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లలోపు విద్యుత్తు వాడే గృహ వినియోగదారులందరికీ జీరో బిల్లులు జారీ చేసిందని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు ఒక లక్ష 79 వేల లబ్దిదారులకు 56 కోట్ల 42 లక్షల రూపాయల లబ్ధి చేకూరిందని తెలిపారు. ధరణి స్థానంలో సమగ్రమైన కొత్త భూభారతి (ఆర్వోఆర్ చట్టం)- 2025ని తీసుకొచ్చిందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు ఒక లక్ష 12 వేల మంది రైతులకు రూ.845 కోట్ల రూపాయలు రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు. 2024-25 సంవత్సరంలో ఇప్పటి వరకు 285 మంది రైతులకు సంబంధించిన వారి నామినీలకు రైతు బీమా కింద 14 కోట్ల 25 లక్షల రూపాయలు జమచేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ యసంగి కాలానికి గాను ఈ రోజు నాటికి 25,212 మెట్రిక్ టన్నుల యూరియా, డిఏపి, కాంప్లెక్స్ ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచటం జరిగిందని తెలిపారు. వానాకాలం 2024-25 సంవత్సర కాలంలో క్వింటా బోనస్ 500 రూపాయలు చెల్లించి 22 వేల 667 మంది రైతుల వద్ద ఒక లక్ష 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యమును ఖరీదు చేయడం జరిగినదని చెప్పారు. ధాన్యం బోనస్ రూ.59 కోట్లు రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగినదని తెలిపారు.

నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆధునీకరణలో భాగంగా రూ.1996 కోట్లతో, ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లైనింగ్, జవహర్ జానపాడు బ్రాంచ్ కెనాల్ లైనింగ్,జానపాడు బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకము,ఆర్-9 ఎత్తిపోతల పథకముల కోసం నిధులు మంజూరైనవని ఇట్టి పనులు పురోగతిలో ఉన్నావని పేర్కొన్నారు.ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకము కోసం రూ. 1541 కోట్ల నిధులు మంజూరైనవని,ఇట్టి పనులు పురోగతిలో ఉన్నావని తెలిపారు. రూ. 88.76 కోట్ల అంచనా వ్యయం తో మూసీ ప్రాజెక్టు కాలువల ఆధునీకరణ పనులు మంజూరైనవని పేర్కొన్నారు. ఇప్పటివరకు 56.17 కోట్ల రూపాయల పనులు జరిగినవని మిగిలిన పనులు పురోగతిలో ఉన్నాయని చెప్పారు. రూ.20 కోట్ల 37లక్షలతో తుంగతుర్తి నియోజకవర్గంలో గల తాటిపాముల గ్రామం వద్ద డియల్ఆర్. బ్రిడ్జ్ ,చెక్ డ్యామ్ పనులు మంజూరైనవని ఇట్టి పనులు టెండర్ దశలో ఉన్నావని కలెక్టర్ పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసు యంత్రాంగం అనుక్షణం పనిచేస్తూ ప్రజలకు మెరుగైన భద్రత, రక్షణ కల్పిస్తూ నిర్విరామంగా పనిచేస్తుందని తెలిపారు.జిల్లా సైబర్ సెక్యూరిటీ టీం ,పోలీసు కళాజాత బృందాలు జిల్లా వ్యాప్తంగా ప్రజలను చైతన్య పరుస్తూ అవగాహన కల్పిస్తున్నారని పేర్కొన్నారు.

ఆకట్టుకున్న జాగిలాల విన్యాసం..

అర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్ ఆధ్వర్యంలో హంటర్ అనే జాగీలం హత్య నేరాలు, దొంగతనాలు జరిగినప్పుడు నిందుతులను ఎలా గుర్తు పడతారో, అలాగే రోలేక్స్ అనే జాగీలం డ్రగ్స్, గంజాయి అనే మత్తు పదార్థలు ఉన్న సంచిని ఎలా గుర్తు పడుతుందో చూపించి జాగిలాలు పరేడ్ గ్రౌండ్‌లో ప్రజలందరిని ఆకట్టుకున్నాయి.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..

విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అపూర్వ పాఠశాలకి చెందిన వినికిడి లోపం ఉన్న విద్యార్థులు చేసిన నృత్యాలు ప్రతి ఒక్కరిని ఆకర్షించాయి. అలాగే మోతే కేజీబివి విద్యార్థులు, శ్లోక పాఠశాల విద్యార్థులు,చివ్వేంల బాలుర సోషల్ వెల్ఫేర్ విద్యార్థులు, ఆత్మకూరు బాలికల సోషల్ వెల్ఫేర్ విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. విధి నిర్వహణలో మంచిగా విధులు నిర్వహించిన ఉద్యోగులకి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రశంస పత్రాలు అందజేశారు..

సమాచార పౌర సంబంధాల శాఖచే ఏర్పాటు చేసిన జిల్లాలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఏర్పాటు చేసిన ఛాయా చిత్ర ప్రదర్శనని కలెక్టర్ ప్రారంభించారు. తదుపరి వివిధ శాఖలచే ఏర్పాటు చేసిన స్టాల్స్‌ని జిల్లా ఎస్పితో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధులను సన్మానించారు.

ఈ కార్యక్రమంలో కోదాడ శాసన సభ్యురాలు నల్లమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ వంగవీటి రామారావు, జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు, అదనపు ఎస్పి జనార్దన్ రెడ్డి, డిఆర్‌డిఎ పిడి వివి అప్పారావు, ఆర్‌డిఓ వేణుమాధవ్, సిపిఓ కిషన్, డిపిఓ నారాయణ రెడ్డి, డిఈ ఓ అశోక్, డిటిడిఓ శంకర్, యస్‌సి వెల్ఫేర్ అధికారి లత, మైనార్టీ అధికారి జగదీశ్వర్ రెడ్డి,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి పథకాల ఘనత రేవంత్‌రెడ్డిదే

- తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామేలు



నవతెలంగాణ-నూతనకల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలనలో ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలలో భాగంగా గణతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలను ఇంటింటికి అందజేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందని తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామేల్ అన్నారు ఆదివారం మండల పరిధిలోని బిక్క హేమల తండా గ్రామపంచాయతీని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని 4 నూతన పథకాల లబ్ధిదారులను ఎంపిక చేసి ఆత్మీయ భరోసా-56, రేషన్ కార్డ్స్-65, రైతుభరోసా-439, ఇందిరమ్మ ఇండ్లు :111 లబ్దిదారులకు పత్రాలను అందజేసి మాట్లాడారు.రానున్న కాలంలో మిగిలిన అన్ని పథకాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్పర్సన్ నాగం జయసుధ మండల ప్రత్యేక అధికారి బాలు తహసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో సునీత ఏపిఓ శ్రీరాములు రెవిన్యూ సిబ్బంది పంచాయితీ రాజ్ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, కాంగ్రెస్ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షుడు పాల్వాయి నాగరాజు, మండల నాయకులు చురకంటి చంద్రారెడ్డి , గోరుగంటి రామ్ కిషన్ రావు, దరిపెల్లి వీరన్న, బాణాల సుదర్శన్ రెడ్డి, దేవిరెడ్డి నర్సిరెడ్డి, మం చక్రయ పాండవుల లింగయ్య, అనంతుల శ్రీనివాస్ ఇరుకు కిరణ్ కుమార్ బంటు క్రాంతి, బొడ్డు పెల్లి అంజయ్య, తొనుకునూరి సైదులు గౌడ్, గుణగంటి వెంకన్న, పంతం వెంకన్న , బత్తుల వెంకట నర్సు, క్రిష్ణ నాయక్ వీరు నాయక్ సత్యం శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



నవతెలంగాణ-తుంగతుర్తి

అర్హత గల ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వ కృత నిశ్చయంతో ఉందని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. ఆదివారం మండలంలోని పైలట్ ప్రాజెక్టుగా ఎంపికైన సింగారం తండాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాల అమలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ మేరకు సంక్షేమ పథకాలు జాబితాలో తమ పేర్లు లేవని ఎవరూ ఆందోళన చెందవద్దని అన్నారు. సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని రానివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఈ మేరకు మండల ప్రత్యేక అధికారి జిల్లా మత్స్యశాఖ అధికారి నాగుల్ నాయక్‌తో పాటు అధికారులతో కలిసి లబ్దిదారులకు సంక్షేమ పథకాల సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,తాహసిల్దార్ దయానంద్,ఎంపీడీవో శేషు కుమార్,డిప్యూటీ తహసిల్దార్ కంట్లమయ్య,మండల వ్యవసాయ శాఖ అధికారి బాలకృష్ణ,ఏపీవో కృష్ణ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,టెక్నికల్ అసిస్టెంట్ సురేష్,ఏఈఓ లు వివిధ గ్రామాల కార్యదర్శులు సింగారం తండా మాజీ సర్పంచ్ పద్మ శంకర్, ఉప సర్పంచ్ సుధాకర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 10 నుంచి శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని బండమీది చందుపట్ల గ్రామంలో వెంచేసియున్న శ్రీ అలివేలు మంగ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి గుట్టపై ఆవిష్కరణ చేశారు. ఫిబ్రవరి 10 నుంచి 15 వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాలను జిల్లా వ్యాప్తంగా ఉన్న భక్తులు హాజరై విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గాయం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. వెంకటేశ్వర స్వామి దేవాలయం గుట్టకు వందల సంవత్సరాల చరిత్ర ఉందని కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ గుండెపునేని రమేష్ రావు, హరికృష్ణ, ముద్ద వెంకన్న, యల్లయ్య శ్రీను, రమేష్, ఉపేందర్, సైదులు, కృష్ణవేణి, లక్ష్మణ్, పాల్గొన్నారు.

'దుర్భాషలాడిన కమిషనర్‌ను సస్పెండ్ చేయాలి'

నవతెలంగాణ-నేరేడుచర్ల

డీసీసీబీ డైరెక్టర్‌పై దుర్భాషలాడిన మున్సిపల్ కమిషనర్‌ను సస్పెండ్ చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు చెన్నబోయిన సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నేరేడుచర్ల లోని మునిసిపల్ కార్యాలయం ఎదుట కమిషనర్ అశోక్ రెడ్డిని సస్పెండ్ చేయాలని నినదీస్తూ ఆ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గతంలో మునిసిపాలిటీ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల విద్యుత్ స్తంభాలకు కరెంట్ షాక్ వల్ల ఒక యువకుడు మృతి చెందాడు. అతని కుటుంబానికి మునిసిపాలిటీ తరపున రెండు లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించారని, ఆ రెండు లక్షల రూపాయలు తానే చెల్లించాలని ఇప్పుడు ఆ డబ్బులు విషయం అడిగేసరికి కమిషనర్ కి తనకు మధ్య వాగ్వాదం చోటు చేసుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో కమిషనర్ తనను దుర్భాషలాడుతూ చెప్పరాని విధంగా బూతులు మాట్లాడారని, కారుతో గుద్దే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఇదే విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో రాత్రి ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని, పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆయన తెలిపారు. మునిసిపల్ కమిషనర్ను వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు హరిబండి సురేష్ బాబు నాయకులు చిన్నబోయిన సైదులు మున్సిపల్ మాజీ చైర్మన్ చందమల్ల జయ బాబు మాజీ మార్కెట్ చైర్మన్ నారాయణ శ్రీధర్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరు సైదులు గరిడేపల్లి మండల నాయకులు కడియం వెంకట్ రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ ఇంజమూరి రాములు, మాజీ సర్పంచ్ పల్లెవంగా నాగరాజు చిట్యాల శ్రీను ఇనపాల పిచ్చిరెడ్డి జెట్టి వెంకన్న ఎల్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

అవార్డు అందుకున్న సబ్ ఇంజనీర్

నవతెలంగాణ-మునగాల

మునగాల ట్రాన్స్కో కార్యాల యంలో సబ్ ఇంజనీర్ పని చేస్తు న్న శ్రీనివాస రెడ్డి ఉత్తమ సబ్ ఇంజనీర్‌గా ఎంపికైయ్యారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శ్రీనివాసరెడ్డి అడిషనల్ కలెక్టర్ రాంబాబు చేతుల మీదుగా అవార్డు అం దుకుంటున్నారు.ఈ కార్యక్రమం లో పలువురు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాపాలన పథకాలు ప్రారంభం

నవ తెలంగాణ-చింతలపాలెం

మండల పరిధిలోని వజినేపల్లి ప్రజాపాలన పథకాల ప్రారంభోత్సవం నిర్వహించడం జరిగిందని మండల ప్రత్యేక అధికారి వై శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన పతకాలు వజినేపల్లి గ్రామం లో రైతు భరోసా లబ్ధిదారులు 563 మంది ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో 91 మంది, కొత్త రేషన్ కార్డులు 199, ఇందిరమ్మ ఇండ్లు 93 లబ్ధిదారులకు లబ్ధిదారుల ధృవీకరణ పత్రాలు అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ టి సురేందర్ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ భూపాల్ రెడ్డి, వ్యవసాయ అధికారి శశాంక్, ఏపీవో జ్యోతి, పంచాయితీ కార్యదర్శి డి శ్రీకాంత్ రెడ్డి, మండల స్థాయి, గ్రామ స్థాయినాయకులు, ప్రజాప్రతినిధులు, పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృదికి నిరంతర కృషి

నవతెలంగాణ-చివ్వెంల

గ్రామాలను అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని కాంగ్రెస్ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు సుంకరి ఉపేందర్ వర్మ అన్నారు. మండల పరిధిలోని గుంజలూరు గ్రామంలో ఆదివారం గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ. 10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. దీనిలో భాగంగా గ్రామాల మౌలిక వసతుల రూపకల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పెద్ది అంజయ్య, కాంగ్రెస్ నాయకులు మొలుగూరి పుల్లయ్య, కొనకంచి శ్రీను, వెంకన్న, శివ, వెంకటేశ్వర్లు, నరేష్, నవీన్ పాల్గొన్నారు.

పైలెట్ ప్రాజెక్టు గ్రామంగా రామచంద్రాపురం

నవతెలంగాణ-మద్దిరాల

తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన పథకాల ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్టు గ్రామంగా రామచంద్రాపురంను తీసుకున్నట్లు తహశీల్దార్ అమీన్ సింగ్ తెలిపారు. ఆదివారం రామచంద్రాపురం గ్రామంలో ప్రజా పాలన పథకాల ప్రారంభోత్సవం లబ్ధిదారులను ప్రకటించారు. లబిదారులకు అర్హత పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ సంఘం సభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నాగయ్య, ఎంపీడీఓ సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అనపర్తి జ్ఞాన సుందర్,మండల వ్యవసాయ అధికారి అనిషారుహి సబ్ ఇన్స్పెక్టర్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీ రేట్లకే ఎరువులు



నవతెలంగాణ-మోతె

ఎమ్మార్పీ రేట్లకే ఎరువులు మందులు ఇవ్వడం జరుగుతుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి తెలిపారు ఆదివారం మండల పరిధిలోని ఉర్లు కొండ అగ్రో రైతు కేంద్రంలో సంబంధిత డైరీ ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ యూత్ లీడర్ వైవిరు సర్వారం ఉర్లుగొండ సర్పంచులు ఇందిరా పురుషోత్తమరావు అనిత వెంకటేశ్వర్లు పులి ఈదయ్య అగ్రో రైతు సేవ కేంద్రం నిర్వాహకులు మూడ్ నగేష్ మూడ్ రమేష్ ఖమ్మం పాటి ఉప్పలయ్య నరసయ్య నగేష్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా సంక్షేమ పథకాల సర్టిఫికెట్ల పంపిణీ



నవతెలంగాణ-గరిడేపల్లి

మండల కేంద్రమైన గరిడేపల్లిలో ఆదివారం జరిగిన ప్రజా పాలన సంక్షేమ పథకాల పంపిణీ కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది. మధ్యాహ్నం ఒంటిగంటకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రసంగంతో ప్రారంభించిన కార్యక్రమంలో లబ్దిదారులకు సంక్షేమ పథకాలకు సంబంధించిన సర్టిఫికెట్లను అధికారులు అందజేశారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 1754 మంది దరఖాస్తు చేసుకోగా 622 మందికి మంజూరైనట్లు అధికారులు తెలిపారు. నూతన రేషన్ కార్డుల కోసం 495 దరఖాస్తులు రాగా 300 మందికి నూతన రేషన్ కార్డులు మంజూరైనట్లు అధికారులు తెలిపారు. వీటితోపాటు 93 మంది తమకు ఉన్న రేషన్ కార్డులలో అదనపు పేరును నమోదు చేసేందుకు దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. గరిడేపల్లి రెవెన్యూ పరిధిలో రైతు భరోసా కింద 3365 మంది రైతులకు చెందిన 7045 ఎకరాలకు 4 కోట్ల 22 లక్షల 70 వేల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. గతంలో వచ్చిన రైతులందరికీ దాదాపు రైతు భరోసా వర్తిస్తుందని గరిడేపల్లి పట్టణ శివారులో ఉన్న కొంత మేరకు మాత్రమే సేద్యం కానీ భూములుగా గుర్తించి వాటిని తొలగించినట్లు అధికారులు తెలిపారు. ఆత్మీయ భరోసా పథకానికి 413 దరఖాస్తులు లాగా 186 మందికి మంజూరైనట్లు అధికారులు తెలిపారు. అనంతరం సమావేశానికి వచ్చిన లబ్దిదారులకు పథకానికి సంబంధించిన మంజూరు పత్రాలను అధికారులు అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్యామ్ సుందర్ ప్రసాద్, తహసిల్దార్ బండ కవిత, ఎంపీడీవో సరోజ, మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజా న్ రెడ్డి, గరిడేపల్లి ఎస్సై నరేష్, ఎంపీఓ హరి నాయక్, ఏపీవో సురేష్, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, బిల్ కలెక్టర్లు సట్టి సతీష్, రావుల వెంకన్న, సుదిరెడ్డి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఎస్ఎఫ్ఐ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కోదాడటౌన్

బహుజన విద్యార్థి యాత్ర లో భాగంగా స్థానిక కోదాడ పట్టణంలో ఉన్న బీసీ వసతి గృహం నందు, బీఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కర్ల ప్రేమానంద్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి కర్ల ప్రేమానంద్ పాల్గొని, మాట్లాడుతూ...ఆర్‌టీఈ 2009 యాక్ట్ ప్రకారం 25శాతం సీట్లు అన్ని ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలో పక్కగా అమలు చెయ్యాలని అలాగే పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్సిమెంట్, స్కాలర్షిప్‌లు వెంటనే విడుదల చెయ్యాలనీ డిమాండ్ చేశారు. తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు విద్య శాఖ కు 15శాతం ఇస్తాం అని చెప్పి, ఇప్పుడు కేవలం 7.3శాతం ఇవ్వడం వలన విద్యా రంగంలో ఉన్న 25 లక్షల నిరుపేద విద్యార్థుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారాయని ఈ విషయం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి స్పష్టంగా కనబడుతుందని కర్ల ప్రేమానంద్ అన్నారు. ఈ కార్యక్రమంలో.. చిరుకుట్ల. కార్తీక్, నల్లఅఖిల్, మహేష్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

భగ్గుమంటున్న సన్న బియ్యం ధరలు

నవతెలంగాణ-మునగాల

మార్కెట్లో సన్న రకం బియ్యం ధరలు భగ్గుమంటున్నాయి. బియ్యం ధరలు చూసి పేదలు మధ్యతరగతి ప్రజలు విస్తుపోతున్నారు. ప్రస్తుత ఏడాది కొత్తవి సన్నరకం సాంబ మసూరి బియ్యం ధరలు క్వింటాలు 42 వందల వరకు ధరలు పలుకుతున్నాయి. గత ఏడాది 2023 డిశంబర్‌లో పండిన పాత బియ్యాన్ని వ్యాపారులు ఏకంగా 54 వందల వరకు పెంచి విక్రయాలు జరుపుతున్నట్లు పేదలు తెలుపుతున్నారు. పనులు లేవు, పైసలు చేతిలో మెదలటం లేదు. దీంతో సన్న రకం బియ్యం కొనలేక పోతున్నామని మునగాల ఎస్సీ కాలనీ వాసులు తెలుపుతున్నారు. వ్యవసాయ పనులు సీజన్‌లో వారం రెండు వారాలకు మించి దొరకటం లేదు. బియ్యం కొనాలంటే వేలకు వేలవుతున్నాయి. నామ మాత్రపు కూలీ పనులతో అంత డబ్బు సంపాదించలేక పోతున్నామని దిగులు చెందుతున్నారు. చాలిచాలని కూలీతో కుటుంబాలు గడవటం కష్టంగా మారిందని వాపోతున్నారు. అసలు పని దొరకని రోజులే అధికంగా వుంటున్నాయి. ఉపాధి కూలీ పనులు అడపాదడపా వుంటున్నాయి. చిన్న చిన్న పనులు చేస్తే కూరగాయల ఖర్చుకే సరిపోవటం లేదని పలువురు బాధపడుతున్నారు. నిత్యం బియ్యపు గింజల కోసమే వెతుకులాటకు తిప్పలు పడుతున్నామని పెర్కొంటున్నారు. ప్రభుత్వం నెలనెల అందించే బియ్యం తోనే కాలం వెళ్ళదీస్తున్నా మంటున్నారు. రేషన్ నుంచి అందె ఆరు కిలోల బియ్యం 15రోజులు కూడా సరిపోవటం లేదంటున్నారు. గ్రామాల్లో ఇతరుల నుంచి లభించే పీడీఎస్ బియ్యాన్ని కిలో 8నుంచి 10 కోనుగోలు చేసి కాలం వెళ్ళ దీస్తున్నామని చెబుతున్నారు. దొడ్డు బియ్యమైనా, నాణ్యత లేకున్నా, అన్నం గంజి గంజిగా వున్నా, ఆకలికి కడుపు నింపుకుంటున్నామని పేదలు తెలుపుతున్నారు. 2011జనాభా లెక్కల ప్రకారం మండలంలో ఎస్టీలు 1932 మంది ఎస్సీలు10 వేల 336మంది బీసీ లు 15వేల మందికి పైగానే వున్నారు. వీరికి నెలకు ఆరు కిలోల వంతున 17 వందల క్వింటాల రేషన్ బియ్యం అందుతున్నాయి. అత్యధికంగా గ్రామాల్లోని నిరుపేదలు వ్యవసాయ కూలీలు తిండికి రేషన్ బియ్యాన్నే వినియోగిస్తున్నట్లు సమాచారం. అనారోగ్య సమస్యలతో బాధపడే వారు మాత్రం దొడ్డు బియ్యానికి దూరంగా వుంటున్నట్లు బాధితులు తెలుపుతున్నారు .పది కిలోలు పావుబస్తా బిపిటి రకం సన్నబియ్యాన్ని తెచ్చుకొని సర్దుకు పోతున్నామంటున్నారు. ఈ ఏడాది స్థానికం గా వుండే చిన్న చిన్న రైస్ మిల్లుల్లో బిపిటి రకం ధాన్యం కరువైయింది. ప్రభుత్వం సన్నాలకు 500 బోనస్ ఇస్తామని ప్రకటించటంతో రైతులు పచ్చి ధాన్యాన్నే కోనుగోలు కేంద్రాల్లోనే విక్రయించారు. దీంతో సన్న రకాలను మర ఆడించి బియ్యాలను అమ్ముకునే మిల్లర్లకు ధాన్యం కొరత ఏర్పడింది. ఫలితంగానే బియ్యం ధరలు పేదలకు అందుబాటులో లేకుండా అయ్యాయని పేదలు అనుకొంటున్నారు. ప్రభుత్వం త్వరితగతిన రేషన్ కార్డుల ద్వారా సన్నరకం బియ్యాలను అందించాలని పేదలు కోరుతున్నారు.



సన్న బియ్యం ధరలు పెరిగాయి: ఎల్.రాంబాయమ్మ



సన్నరకం బియ్యం ధరలు మండి పోతున్నాయి. పేదోళ్ళం కొనలేక పోతున్నాము. పనులు లేవు పైసలు మెదలటం లేదు.దొడ్డు రకం రేషన్ బియ్యమే తింటున్నాము. ప్రభుత్వం సన్నరకం బియ్యం అందించాలి.

పనులు దొరకటం లేదు: కిన్నెర వెంకన్న వ్యవసాయ కూలీ



ఏడాది రెండు నెలలు కూడా కూలీ పనులు దొరకటం లేదు. కుటుంబాలు గడవటం భారంగా మారింది. బియ్యం ధరలు అందుబాటులో లేవు. ప్రభుత్వ రేషన్ బియ్యంతో సర్దుకు పోతున్నాము. వెంటనేసన్న బియ్యం పంపిణీ చేయాలి.

నవతెలంగాణ
3
యాదాద్రి భువనగిరి
సోమవారం | జనవరి 27, 2025 | www.navatelangana.com

నల్లచట్టాలకు వ్యతిరేకంగా బైక్ ర్యాలీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలకేంద్రంలో ఆదివారం నల్లచట్టాలను వెనుకి తీసుకొని రైతులపై తీసుకొస్తున్న చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రైతుసంఘాల ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు.రైతు సంఘం నాయకులు కళ్ళపు అడివయ్య, కేముడు ఉప్పలయ్య, చెక్క వెంకటేష్ ,బండ శ్రీనివాస్, రాజయ్య మాట్లాడారు. రైతులు పండించిన పంటలకు



తగిన గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెజార్‌కుమార్, నాగరాజు ,బాల మల్లేష్, గుత్తిపాముల శ్రీనివాసరావు, మిట్ట శంకరయ్య, బండ శ్రీను, కొమురయ్య, అంజిబాబు, ఇక్రిసాదేవ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తోటి మిత్రునికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-బొమ్మలరామారం

బొమ్మలరామారం మండలంలోని మర్యాల గ్రామానికి చెందిన 1997బి98 పదవ తరగతి విద్యార్థులు తోటి విద్యార్థి బాలమణి కుమారుడికి కంటి ఆపరేషన్ కొరకు తమ తోటి చదివినా పదవ తరగతి మిత్రులందరు కలిసి రూ.27500 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఉపసర్పంచ్ ముద్దం శ్రీకాంత్‌రెడ్డి, మన్నె సతీష్, భగవంత్‌రెడ్డి, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



రవితేజకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేరాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెంకు చెందిన కొయ్యడి రవితేజగౌడ్ ఇటీవల అమెరికాలో దుండగుల కాల్పుల్లో మృతిచెందిన ఘటన తెలిసిందే.మూడు రోజులకు మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చారు. రవితేజ భౌతికకాయాన్ని ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పూలమాలలలేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఘటన జరిగిన తీరును కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు

భానును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

చౌటుప్పల్ మండలం చిన్నకొండూరు గ్రామానికి చెందిన తీగుళ్ళ భాను ఏడాదికింద గ్రామపంచాయతీ ట్రాక్టర్ వెనుక నుండి ఢీకొనడంతో తీవ్రంగా గాయపడి మంచానికే పరిమితమై ఇంట్లోనే వైద్యం చేయించుకుంటున్నాడు.కాగా అతన్ని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు.భాను కోలుకోవడానికి ఆర్థికసాయంతో పాటు హైదరాబాదులో మెరుగైన చికిత్స అందిస్తానని భాను తల్లిదండ్రులకు రాజగోపాల్‌రెడ్డి హామీ ఇచ్చారు.

పాఠశాలకు గ్యాస్ స్టౌ, సిలిండర్ బహూకరణ

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని బోగారం గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు కునూరు సాయికుమార్‌గౌడ్ ఆదివారం గ్యాస్ స్టౌ, సిలిండర్‌ను పాఠశాల సిబ్బందికి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నారని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచి, ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంపల రామచంద్రారెడ్డి, మద్దెపూరి ఐలయ్య, గోగు సత్తయ్య, అంతటి ధనమ్మ మల్లేష్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అభినందనీయం

నవతెలంగాణ-రామన్నపేట

సుదీర్ఘకాలం వర్గీకరణ కోసం ఉద్యమాన్ని నిర్వహించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు భారత అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ ప్రకటించడం హర్షనీయమని నకిరేకంటి రవీందర్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దశాబ్దాల పాటు ఆయన చేసిన సామాజిక ఉద్యమాలకు అరుదైన గౌరవం దక్కిందన్నారు.కృష్ణమాదిగ, మాదిగ ఉపకులాలకు విద్య, ఉద్యోగరంగాల్లో జరుగుతున్న అన్యాయాన్ని తెలుసుకుని ఎస్సీ ఏబీసీడీ వర్గీకణకోసం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని స్థాపించారన్నారు. మాదిగ దండోరా ఉద్యమంతో కృష్ణమాదిగ మాదిగల ఆత్మగౌరవ ప్రతికగా నిలిచారన్నారు.

కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి ప్రారంభం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ప్రజా పాలనలో గ్రామ సభకు వస్తున్నా దరఖాస్తులు బీఆర్ఎస్ పదేండ్ల చేతగాని పాలనకునిదర్శనమని, కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి ప్రారంభ మైందని కాంగ్రెస్ ఓబీసీ పట్టణ అధ్యక్షులు పొరల్ల సతీష్ అన్నారు. ఆలేరు మండలకేంద్రంలో ఆదివారం ఆ పార్టీ సభ్యులతో కలిసి మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత ప్రభుత్వ పథకాలపై స్పందిస్తూ, గ్రామసభల్లో నిరసనలు వ్యక్తం అవుతున్నాయని మాట్లాడుతున్నారన్నారు.బీఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్‌కార్డు, అభివృద్ధి, సంక్షేమపథకాలైనందున దరఖాస్తులు అధిక సంఖ్యలో వస్తున్నాయన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, సంతోష్,నాగరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న మదర్ డెయిరీ డైరెక్టర్

నవతెలంగాణ-మోత్కూర్

నార్ముల్ మదర్ డైరీ మోత్కూరు చిల్లింగ్‌సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న కార్మికుడు ఏ.రాంరెడ్డి ఇటీవల గాయపడడంతో ఆదివారం మదర్‌డెయిరీ డైరెక్టర్ రచ్చ .లక్ష్మీనరసింహారెడ్డి, కార్మికుని ఇంటికి వెళ్లి రూ.25వేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ రాంరెడ్డికి అండగా ఉంటానన్నారు.అధైర్యవడవద్దని మనోధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో



బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పి.రమేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ యాకూబ్‌రెడ్డి, నాయకులు జి.మల్లేశం, కొండా సోములు, మోత్కూర్ చిల్లింగ్ సెంటర్ మేనేజరు ఉమామహేశ్వర్, సిబ్బంది శ్రీనివాస్, కిరణ్ పాల్గొన్నారు.

ఒగ్గు కళాకారుడు నంద నరేశ్‌కు గౌరవ డాక్టరేట్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రముఖ ఒగ్గు కళాకారుడు నంద నరేష్‌కు బర్కిలీ, చికాగో, (యూఎస్ఏ)కు చెందిన యునైటెడ్ థియోలాజికల్ రీసెర్చ్ యూనివర్శిటీ గౌరవ డాక్టరేట్‌ను శనివారం తమ యూనివర్సిటీలో రిటైర్డ్ జడ్జి మధుసూదన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒగ్గు కళారంగంలో నంద నరేష్ చేస్తున్న సేవలకు గౌరవ డాక్టరేట్ అందజేయడం జరిగిందని తెలిపారు.టెక్నాలజీ సహాయంతో ఒగ్గు కళా రంగంలోని విశేషాలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా వేదికగా భవిష్యత్‌తరాలకు తెలియజేస్తున్నారని పేర్కొన్నారు. నంద నరేష్ మాట్లాడుతూ అంతరించిపోతున్న ఒగ్గు కళాను తాను సోషల్ మీడియా వేదికగా సమాజానికి తెలియజేస్తున్న తనను గుర్తించి గౌరవ డాక్టరేట్ అందించడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరింత చురుకుగా తన సేవలను కొనసాగిస్తానని తెలిపారు. యునైటెడ్ థియోలాజికల్ రీసెర్చ్ యూనివర్శిటీ గౌరవ డాక్టరేట్ అందించడం తనకిచ్చిన గౌరవంగా భావిస్తానని తెలిపారు. ఆలేరు పురపాలక సంఘం వర్డ్ కౌన్సిలర్ సంగు భూపతి నరేష్‌ను అభినందించారు.ఈ కార్యక్రమంలో వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ బింగి నరేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో యువత శక్తిని చూపుదాం

- దేశభక్తిని చాటుదాం
- ఆర్‌కే హాస్పిటల్ అధినేత రాజ్‌కుమార్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

దేశ అభివృద్ధిలో యువత శక్తిని చాటి, దేశభక్తుని చాటుదామని శ్రీ ఆర్‌కెహాస్పిటల్ అధినేత చావ రాజ్ కుమార్ అన్నారు.శనివారం రాత్రి భువనగిరి జిల్లాకేంద్రానికి చెందిన ఆర్కే హాస్పిటల్ అధినేత వలిగొండ మండలంలోని రెడ్లరేపాక గ్రామంలో యంగ్ ఇండియా యంగ్ లీడర్‌షిప్ కార్యక్రమంలో భాగంగా మాట్లాడారు. వన్ స్టాప్ సొల్యూషన్ ఫర్ యూత్ ఎన్జీవో మూడవ ఆర్గనైజేషన్ సమావేశంలో భాగంగా లీడ్ టుడే చేంజ్ టుమారో అనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు.హరితగృహ వ్యవసాయ నిపుణులు పి.బాలస్వామి మాట్లాడుతూ తక్కువసమయంలో ఎక్కువఉత్పత్తిని తక్కువవ్యయంతో ఎక్కువ రాబడి అన్నికాలలో పొందవచ్చన్నారు.హరితగృహాల ద్వారా ఆర్థికవ్యవసాయం సాధించవచ్చని పేర్కొన్నారు యువతరం తలిస్తే నవతరాన్ని సృష్టించవచ్చని ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అసిస్టెంట్ ప్రొఫెసర్ సుధగాని మహేశ్వర్‌గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మెన్ అంబోజు మల్లేశం, జాయింట్ సెక్రెటరీ యేంపాల కొండల్‌రెడ్డి, ట్రెజరీ వెంకట్ రాజుగౌడ్, డైరెక్టర్ శ్రవణ్‌రెడ్డి, సంపత్‌కుమార్‌గౌడ్, శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ఇందిరమ్మ రాజ్యం

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం మసీదుగూడెంలో ప్రజాపాలన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా పథకాలను ఆదివారం ముఖ్యఅతిథిగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొని లబ్దిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తానని చెప్పి మోసం చేసిందదన్నారు.అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను చిన్నాభిన్నం చేసి కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన మాటకోసం మీ ఆశీర్వాదంతో ఒక్కో హామీని నెరవేర్చుకుంటూ వస్తున్నామని పేర్కొన్నారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్క లబ్దిదారునికి ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా పార్టీలకు అతీతంగా నిరుపేదలకు కచ్చితంగా ఇస్తామన్నారు..ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందించాల్సిన బాధ్యత శాసనసభ్యుడిగా తనపై ఉందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లలో ఒక్క రేషన్‌కార్డు ఇచ్చిన పాపాన పోలేదన్నారు.2014 ముందు కాంగ్రెస్ ముఖ్యమంత్రులు వైయస్ రాజశేఖర్‌రెడ్డి, కిరణ్‌కుమార్ రెడ్డిలు ఇచ్చిన రేషన్‌కార్డులు తప్ప!మాయల మరాఠీ కేసీఆర్ పదేండ్లకాలంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. మళ్లీ ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నూతన రేషన్ కార్డులు ఇస్తున్నారని చెప్పారు.కొత్త రేషన్ కార్డుల మంజూరు నిరంతర ప్రక్రియ ఎవరు కూడా అధైర్యపడొద్దన్నారు. మీకు ఇచ్చిన



బీబీనగర్‌లో..

హామీలను నెరవేర్చడానికి మీకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మా మంత్రులు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారని అన్నారు.బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగే పార్టీ కాంగ్రెస్ అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి,మండల ప్రత్యేక అధికారి రవీందర్ ,తహసీల్దార్ హరికృష్ణ, ఎంపీడీవో సందీప్‌కుమార్, మండల వ్యవసాయ అధికారి నాగరాజు, మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి పబ్బు రాజుగౌడ్, మాజీ ప్రతినిధులు చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి,చౌటుప్పల్ బ్లాక్ మండల, పట్టణ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్ పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలను చౌటుప్పల్ మండలంలో రాచకొండ పోలీస్ కమిషనరేట్ చౌటుప్పల్ ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ పటోళ్ల మధుసూదన్‌రెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సందీప్ కుమార్ ,తహసీల్దార్ కార్యాలయంలో శివకోటి హరికృష్ణ, వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మన్మథకుమార్, ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సీఐ విజయ్‌మోహన్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్‌చైర్మెన్ చెన్నగోని అంజయ్యగౌడ్, మాజీ ఎంపీపీ చిక్క నరసింహ, మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, నాయకులు దూడల భిక్షంగౌడ్,చింతల సాయిలు,బత్తులదాసు, కొత్త పర్వతాలు యాదవ్,ఢిల్లీ మాధవరెడ్డి పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్: 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భువనగిరి పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో ప్రతిభావంతులకు వ్యాసరచన, చెస్, క్యారమ్స్ ఉపన్యాసం పాటల పోటీలు నిర్వహించారు.విద్యార్థులకు యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనంద్‌యాదవ్ బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలలో ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థులు పాల్గొనాలని కోరారు. విద్యతోనే పేదరిక నిర్మూలన జరుగుతుందన్నారు. దానికి నేనే ఒక చక్కటి ఉదాహరణ అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, డీన్, పీఈటీ, హైస్కూల్, ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు, పేరెంట్స్ పాల్గొన్నారు.

భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ హనుమంతరావు జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. బీఆర్ఎస్ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జి తహసీల్దార్ కల్యాణ్, రూరల్ పోలీస్‌స్టేషన్‌లో సంతోష్‌కుమార్, ఎంఈఓ కార్యాలయంలో నాగవర్ధన్‌రెడ్డి, జెడ్పీ కార్యాలయంలో జెడ్పీ సీఈఓ శోభారాణి ఆవిష్కరించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బీరు మల్లయ్య, జక్క రాఘవేందర్‌రెడ్డి, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, జిలుగు సతీష్ పవన్, ఎల్లంల జంగయ్య యాదవ్, ఎడ్ల శ్రీనివాస్, సిరికొండ శివకుమార్, కొత్తపల్లి ఆనంద్‌యాదవ్, నానం కృష్ణగౌడ్, ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఫకీర్ కొండల్‌రెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, నాయకులు సిలువేరు ఎల్లయ్య, ఎదునూరి మల్లేశం, గునుగుంట్ల శ్రీనివాస్ గౌడ్, రాశాల వెంకటేష్, పాండాల మైసయ్యగౌడ్ పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: ఆలేరు మండలకేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర ఉత్సవాల కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్, ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య పాఠశాలకు 30 క్రీడా దుస్తులు అందజేశాడు, క్రీడాకారులతో పాటు మధ్యాహ్న భోజన



భువనగిరిలో...

కార్మికులకు, నైట్‌వాచ్‌మెన్‌కు దుస్తులు అందజేశాడు. టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్‌రెడ్డి విద్యార్థులకు ఉద్దేశించి మాట్లాడారు. పూల నాగయ్య ని అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం: మండలంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ ఎం కృష్ణ ఎంపీడీవో ప్రమోద్ కుమార్,ఎస్సై జగన్, ఏఓ వర్షిని,ఏపీఎం యాదయ్య పీఏసీఎస్ చైర్మెన్లు డోడ యాదిరెడ్డి,జక్కడి జంగారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు,అంగన్వాడీ టీచర్లు,పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు తమ కార్యాలయం ముందు జెండా ఎగురవేశారు.అంతకుముందు ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు గ్రామంలో అమరవీరులను స్మరించుకుంటూ ర్యాలీ నిర్వహించారు.గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని ఆయా పాఠశాలల్లో నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

బీబీనగర్ : ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీధర్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఎచ్ఓ ప్రభాకర్‌రెడ్డి, సబ్ రిజిస్టర్ కార్యాలయంలో నరేష్, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మెన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే కాంగ్రెస్ కార్యాలయం ముందు ఆ పారీమండల అధ్యక్షులు సురకంటిసత్తిరెడ్డి, బీఆర్ఎస్ కార్యాలయం ముందు మండలఅధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాస్ జాతీయజెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు పంజాల రామాంజనేయులుగౌడ్ ,పొట్టోళ్ల శ్యామ్‌గౌడ్, గోలి పింగళ్‌రెడ్డి, మల్లగారి శ్రీనివాస్, నారగోని మహేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్టరూరల్ : యాదగిరిగుట్ట పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. వడ్డే ఓబ్బన్న చిత్రపటం వద్ద వడ్డేరుల సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజుగౌడ్, పట్టణ అధ్యక్షులు బందారపు భిక్షపతిగౌడ్, మండల నాయకులు కర్రె వీరయ్య, కాటబత్తిని ఆంజనేయులు, ముక్కెర్ల మల్లేష్ యాదవ్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో...

భూదాన్‌పోచంపల్లి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాల అర్హులకు అడిషనల్ కలెక్టర్ గంగాధర్ అందజేశారు గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మండల పరిధిలోని వంకమామిడి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి ఆదివారం అర్హులకు రైతు భరోసా ద్వారా వ్యవసాయానికి యోగ్యమైన ప్రతి ఎకరాకి సంవత్సరానికి 12000 చొప్పున రెండు విడుదలగా మొదటి విడతలో 6000 చొప్పున ప్రొసీడింగ్స్‌ను అర్హులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు సామ మధుసూదన్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ సామ మోహన్‌రెడ్డి, ఎంపీడీవో భాస్కర్, తహసీల్దార్ నాగేశ్వరరావు స్పెషల్ ఆఫీసర్ శర్మ, సెక్రెటరీ సుష్మ అగ్రికల్చర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలేరుటౌను: ఆలేరు పట్టణంలో, మండలంలోని పలు గ్రామాలలో వాడ వాడనా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కోర్టు హాలు, తాసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, వ్యవసాయ శాఖ కార్యాలయం, విద్యుత్ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద, పి ఆర్ డి ఈ, ఆర్డబ్ల్యూఎస్, అధికారులు, ప్రజాసంఘాలు, పార్టీల సభ్యులు, వైద్యులు, ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రాంగణంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆలేరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు పాశికంటి శ్రీనివాస్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంగం ప్రధాన కార్యదర్శి చిక్క శ్రవణ్ కుమార్ పద్మశ్రీ చింతకింది మల్లేశం, చింతకింది మురళి,చింతకింది ప్రకాష్,ఆడెపు బాలస్వామి, బేతి రాములు, బింగి నరసింహులు, బడుగు జహంగీర్, గుజ్జ అశోక్, బేతి శ్రీనివాస్,గట్టు



మోత్కూరులో..

రాజు, మెరుగు శ్రీధర్, బొంతపల్లి మధు, ఎంబ యాదగిరి,చింతకింది రామానుజం,బింగి రవి,ఎలగందుల సురేష్ ,పాశికంటి ఉపేందర్ సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక పోచమ్మ తల్లి దేవాలయం వద్ద భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో కవి రచయిత డా" తిరునగరి శ్రీనివాస్ జెండావిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో బోట్ల విశ్వేశ్వర్, సబ్బన్ సుభాష్, పాశీకంటి శ్రీనివాస్, బండ శ్రీనివాస్, దయ్యాల సిదులు, ముత్యాల శ్రీనివాస్, గంజి వెంకటేష్, కుడికాల భానుచందర్, కుడికాల రాకేష్, పుప్పాల సిద్దులు, చిప్ప ప్రభాకర్, బండ అశ్వత్, ఆడిపు భరత్, బండ మనోజ్, దయ్యాల చైత్ర తదితరులు పాల్గొన్నారు. బీసీ కాలనీ ఆలేరు శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షులు పాశికంటి ఉపేందర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ఆంజనేయులు, భోగ వెంకటాచలం, పాము మార్కండేయ ,దొంత స్వామి ,నాగరాజు ,సిద్దులు ,నర్సింహులు, వెంకటేష్ ,రాము ,భాస్కర్ ,శ్రీధర్, రవి ,రాములు, ఎంపీడీవో , ఎంఆర్ఓ, ఆర్డబ్ల్యూఎస్, పి ఆర్ డి ఈ, ఉపాధ్యాయులు వైద్యులు లాయర్లు పాల్గొన్నారు.

రామన్నపేట: మండలంలోని పల్లివాడ గ్రామంలోని పాఠశాలలో మాజీ ఉపసర్పంచ్ కల్లూరి



ఆలేరులో...

నాగేష్ పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు సురేందర్‌రావు గణతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక ప్రభుత్వాసుపత్రి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్ శిరీష, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ లాల్‌బహదూర్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో భూక్యా యాకూబునాయక్, పోలీస్ కార్యాలయం వద్ద సీఐ నిగిడాల వెంకటేశ్వర్లు, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్సై లక్ష్మయ్య, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ రాహత్ ఖానం, వెలుగు కార్యాలయం వద్ద ఏపీవో రాంప్రసాద్, ఉపాధిహామీ కార్యాలయం వద్ద ఏపీవో వెంకన్న, కాంగ్రెస్ దిమ్మె వద్ద మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పట్టణ పద్మశాలి సంఘం కార్యాలయం వద్ద అధ్యక్షులు రచ్చ యాదగిరి, సిల్క్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు జెల్లా వెంకటేష్, మత్స్య కార సొసైటీ వద్ద అధ్యక్షులు కందుల హనుమంతు, పొట్టి శ్రీరాములు విగ్రం వద్ద ఈశ్వరయ్య, గాంధీ విగ్రహం వద్ద కొంపల్లి విజయనందం, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద సూపరింటెండెంట్ డాక్టర్ ఈశ్వర్, మేరు సంఘం వద్ద లవణం ఉపేందర్, వంశీరాజ్, సంక్షేమ సంఘం వద్ద అధ్యక్షులు శ్యామల సత్తయ్య, జాతీయ జెండాను ఆవిష్కరించారు. మదర్‌థెరిస్సా పాఠశాల విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.పాఠశాల కరస్పాండెంట్ పట్టణంలో మువ్వన్నెల జెండాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు గంగుల వెంకటరాజూరెడ్డి, ఆకురపు మధుబాబు, సాల్వేరు అశోక్, గోదాసు పృథ్వీరాజ్, ఎండి రేహాన్, ఊట్కూరు నరసింహ, ఎండి నాసర్, సాల్వేర్ లింగం, గోదాసు శ్రీమన్నారాయణ, బొడ్డు సురేందర్‌రావు, ఎండి జమీరోద్దీన్, ఎండి.అక్రమ్, జెల్లా వెంకటేష్, కందుల హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

వలిగొండరూరల్: టేకులసోమారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి చేగూరి మల్లేశం అనంతరం గ్రామపంచాయతీ దగ్గర ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం చేగూరి మల్లేశం సహకారంతో అంగన్వాడి చిన్నారులకు పలకలు, బకెట్, బిందె,శెట్టయి, నిత్యవసర వస్తువులను మల్లేషన్న టీం సభ్యులు అందజేశారు.

భువనగిరి: యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా భువనగిరి శాసనసభలు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, యాదాద్రి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ అవైస్ చిస్తీ , మార్కెట్ కమిటీచైర్మెన్ టౌన్ అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, రీడర్స్, గ్రంథాలయ సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. జాతీయ జండాను ఆవిష్కరించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ శ్రీరేఖ బాబురావు. భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో గణతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చైర్మన్ రేఖ బాబురావు వ్యవసాయ మార్కెట్ ఆవరణలో



రామన్నపేటలో..

బీఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మెన్ రాజేష్ పైలెట్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, కల్లూరి రామచంద్రారెడ్డి, భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మెన్ ఎన్నబోయిన ఆంజనేయులు, వైస్‌చైర్మెన్ చింతల కిష్టయ్య, పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్, మండల అధ్యక్షులు జనగాం పాండు, కార్యకర్తలు పాల్గొన్నారు. పట్టణంలోని 76 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని విశ్వకర్మ వడ్రంగి పారిశ్రామిక సహ కార సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసిన అధ్యక్షులు చెన్నోజు నరేంద్రచారి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి సమక్షంలో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసింది.

మోత్కూర్ : మండలంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీవో బాలాజీ, మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ శ్రీకాంత్, పోలీస్‌స్టేషన్ వద్ద స్థానిక ఎస్సై నాగరాజు, ఐసీడీఎస్ వద్ద సీడీపీఓ జ్యోత్స్న, శాఖ గ్రంథాలయం వద్ద గ్రంథాలయ ఇన్‌చార్జి బాబుచారి, ప్రెస్‌క్లబ్ వద్ద ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎం.ప్రదీప్‌శర్మ కాంగ్రెస్ కార్యాలయం వద్ద పైళ్ల సోమిరెడ్డి, వంగాల సత్యనారాయణ, గుండగోని రామచంద్రుగౌడ్, బీఆర్ఎస్ నాయకులు పొన్నెబోయిన రమేష్,కొణతం యాకూబ్‌రెడ్డి, బీజేపీ నాయకులు గాదె మధుసూదన్, చాడ మంజుల, గౌరు శ్రీనివాస్, నాగార్జునరెడ్డి, సోమయ్య, ఆర్యవైశ్య సంఘం కార్యాలయం వద్ద మొగుళ్లపల్లి సోమయ్య, వివిధ కార్యాలయాల వద్ద ఆయా ప్రతినిధులు జెండాలు ఎగరవేశారు.పట్టణ ఆర్య వైశ్యసంఘం ఆధ్వర్యంలో నూతనంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు గా ఎన్నికైన సంఘ సభ్యులు సోమ వెంకటేశ్వర్లు, బుస్సా రవిని సభ్యులచే సన్మానం చేశారు.వివిధ పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు, పట్టణంలో మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు.

76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు

జాతీయపతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ హనుమంతరావు

పోలీసుల గౌరవ వందనం స్వీకరణ

భువనగిరి: 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ హనుమంతరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. డీసీపీ రాజేష్‌చంద్రతో కలిసి పోలీసుల గౌరవవందనం స్వీకరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దేశమంతా ఆనందోత్సాహాలతో గణతంత్ర దినోత్సవాన్ని పండుగలా జరుపుకునే పర్వదినమిది అన్నారు.



యాదగిరిగుట్టలో..

ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా భారత్‌ను నిలుపుకునేందుకు, భారతరత్న డా. బీఆర్.అంబేద్కర్ సారధ్యంలో రాయబడిన భారత రాజ్యాంగము జనవరి 26, 1950 రోజున అమలులోకి రావడంతో రిపబ్లిక్ డే వేడుకలు జరుపుకోవడం సంతోషమన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో సాధించిన ప్రగతిని వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర మహిళా అభివృద్ధి సంస్థ చైర్మెన్ బండ్రు శోభారాణి, డీసీపీ రాజేష్‌చంద్ర, అడిషనల్ కలెక్టర్లు వీరారెడ్డి, గంగాధర్, ఏసీపీ రాహుల్ రెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జిల్లా నివేదిక

కలెక్టర్ హనుమంతరావు జిల్లా అభివృద్ధి సంక్షేమపథకాలను, ఇతర అంశాలను జిల్లా నివేదిక ద్వారా వివరించారు. జిల్లాలో ప్రజాపాలన సేవా కేంద్రాలు 17 మున్సిపాలిటీ కార్యాలయాలు 8 కేంద్రాలు, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఒకటి మొత్తం 26 ప్రజాపాలన సేవాకేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజాపాలన సేవా కేంద్రాలకు వచ్చిన 45 వేల68 దరఖాస్తులను పరిష్కరించినట్లు తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులలో ఒక కోటి నాలుగు లక్షలా 96,352 మహిళా ప్రయాణికులకు రూపాయలు 53 కోట్ల ఐదు లక్షల రూపాయలతో ఉచిత ప్రయాణం కల్పించామన్నారు.1,24,వేల899 మంది కి మహాలక్ష్మి పథకం కింద వంటగ్యాస్ సిలిండర్లు తక్కువ ధరకు అందించామన్నారు. గృహజ్యోతి పథకం, రైతు రుణమాఫీ, రైతు భరోసా, చేయూత, యువ వికాసం పథకాల లబ్దిదారులను, ఇతర వివరాలను తెలిపారు. సాంఘిక, విద్య, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ, కుల సర్వే నిర్వహించినట్లు పేర్కొన్నారు. జిల్లా ప్రజలలో సాంఘిక దురాచారాలపై అన్ని ముఖ్యమైన ప్రాంతాలలో సాంస్కృతిక ప్రదర్శనలు ఇస్తూ ప్రజలలో సరియైన అవగాహన కల్పిస్తున్నామన్నారు.జిల్లాలో పరిపాలనను ప్రజలకు చేరువగా తీసుకెళ్ళి అభివృద్ధి ఫలాలను ప్రజలందరికి అందేటట్లు చేయడానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి శుభాశీస్సులు తెలిపారు. ఇదే స్ఫూర్తితో అందరము కలిసికట్టుగా పనిచేసి మన జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పాటుపడదామన్నారు.ఆ దిశలో మనమందరం అంకితమై శ్రమిస్తూ. తెలంగాణ రాష్ట్రం లో యాదాద్రి భువనగిరి జిల్లా ను అగ్రగామి గా నిలుపుదామని కోరారు. వివిధ శాఖలు ప్రజలకు అందజేస్తున్న సంక్షేమపథకాలతో శకటాలను ఏర్పాటు చేసి ప్రదర్శించారు.

అడ్డగూడూరు : మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శేషగిరిరావు, ఎంపీడీవో కార్యాలయంలో శంకరయ్య, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ నాగరాజు, కోపరేటివ్ బ్యాంకులో కొప్పుల నిరంజన్‌రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో భరత్ రాథోడ్, వెటర్నరీ హాస్పిటల్‌లో అనిల్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో పాండురంగ చారి జెండా ఆవిష్కరించారు. వివిధ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ కార్యాలయంలో పోలే బోయిన లింగయ్య యాదవ్, బిఆర్ఎస్ కార్యాలయంలో కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, బీజేపీ కార్యాలయంలో ననుబోతు సైదులు జెండాను ఆవిష్కరించారు.



అడ్డగూడూరులో..

శ్రీమత్స్యగిరి ఆలయంలో ఎంపీ చామల ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి ఆదివారం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీకి దేవస్థానం అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామి వారి సన్నిదిలో అభిషేకం నిర్వహించిన వేదపండితులు ఆశీర్వచనాలు అందజేసి తీర్థప్రసాదాలతోపాటు మెమోంటో అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నదాన సత్రానికి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్‌రెడ్డి, బద్దం పుల్లారెడ్డి, సామ రాంరెడ్డిలు,వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్, ఎస్ఐలకు ఉత్తమ అవార్డులు

నవతెలంగాణ-అర్వపల్లి



గణతంత్ర దినోత్సవ పురస్కరించుకొని జిలా ఉత్తమ తహసిల్దారుగా మండల తహసిల్దార్ జై శ్రీనివాసులు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఎస్సై బాలకృష్ణ జిల్లా ఉత్తమ ఎస్ఐగా కలెక్టర్, ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. తహసీల్దార్ ఎస్సైలను అధికారులు కార్యాలయం సిబ్బంది ప్రత్యేక శు భాకాంక్షలు తెలియజేశారు. ఉత్తమ కంప్యూటర్ ఆపరేటర్‌గా ఖమ్మపాటి సైదులు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

సంక్షేమపథకాల అమలులో దేశంలోనే తెలంగాణ ఆదర్శం

- నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-వలిగొండ రూరల్

స్వతంత్ర భారత దేశంలో దళితులకు, బీసీలకు,రైతులకు, నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల పంపిణీ దేశానికే ఆదర్శమని నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తంకుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని నాతాళ్లగూడెంలో ప్రజాపాలన సభలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు.ప్రజాపాలనలో భాగంగా ఆరు గ్యారంటీలలో భూమిలేని నిరుపేద రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం సంవత్సరానికి రూ.12 వేల చొప్పున ఐదుగురు లబ్దిదారులకు అందజేస్తామన్నారు.స్థలం ఉండి ఇందిరమ్మ ఇండ్లు లేని వారికి నిర్మించుకోవడానికి 98 మంది లబ్దిదారులకు రూ.5 లక్షల చొప్పున మంజూరు పత్రాలను అందజేశారు.రేషన్ కార్డులు లేనివారికి 96 మంది కొత్త రేషన్ కార్డులు,రేషన్ కార్డులో కొత్తగా 16 కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేసుకునే వారికి, రైతు భరోసా కింద గత ప్రభుత్వం ఇచ్చినదాని కన్నా రెండువేలు పెంచి రూ.12 వేల చొప్పున 380 మంది రైతులకు ఎంపిక చేసి వారికి మంజూరు పత్రాలను మంత్రి చేతులమీదుగా లబ్దిదారులకు అందజేశారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపాలని పని చేస్తుందన్నారు.మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షలకు పెంచడం, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విదంగా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశామన్నారు.ప్రస్తుతం పేద ప్రజలకు సంక్షేమపథకాల అమలుకు మండలానికి ఒక గ్రామం ఎంపిక చేసి లబ్దిదారులకు అందజేస్తున్నామన్నారు.ఈ సంక్షేమపథకాల కొనసాగింపు లబ్దిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. దేశంలోనే మన తెలంగాణలో ధాన్యం అధికంగా పండించారని,



ప్రభుత్వం కొన్న సన్న ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాలకు 500 బోనస్ ఇచ్చామని అన్నారు. రేషన్ కార్డుల పంపిణి ప్రక్రియ పూర్తి కాగానే లబ్దిదారులందరికీ 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణి చేస్తామని అన్నారు. సంక్షేమ పథకాల పంపిణి పారదర్శకంగా అమలుకోసం గ్రామ సభలు నిర్వహిస్తుంటే ప్రతి పక్షాల నాయకులు ఓడిపోయిన బాధతో బిఆర్ఎస్, బిజెపి నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని,ప్రతి పక్షాలు చెప్పే కల్లబొల్లి మాటలు ఎవరూ విశ్వసించవద్దని సూచించారు.స్థానిక ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి ఈ ప్రాంత సాగునీటి కాల్వలకు రీ మోడల్ చేయడానికి కల్వర్టుల నిర్మాణానికి రూ.9 కోట్లు నిదులు విడుదల చేయాలని కోరారని వాటిని వెంటనే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలనలో గ్రామసభల ద్వారా పేద ప్రజలు చేసుకున్న దరఖాస్తులను అత్యంత పారదర్శకంగా ఎటువంటి అనుమానాలకు తావు లేకుండా అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం రైతులను రుణ విముక్తులను చేయడానికి 22 వేల కోట్ల రూపాయలు రుణ మాఫీ చేశామన్నారు.వ్యవసాయ యోగ్యం అయ్యే భూమి ఎకరాకు సంవత్సరానికి 12 వేలు అందజేస్తామని, దేశంలో ఏ రాష్ట్రం లో లేని విదంగా భూమి లేని నిరుపేద రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందజేస్తామని అన్నారు.ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేస్తుందని, ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతిఒక్క దరఖాస్తును అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. అన్నారు. ఈ ప్రాంత రైతాంగానికి సాగు నీరు అందించే సాగు నీటి కాల్వల అభివృద్ధికి ప్రభుత్వం సుమారుగా రూ. 500 కోట్ల నిధులు మంజూరు చేశారని, ఈ కాల్వలను రీమోడల్ చేయడానికి, కల్వర్టులు నిర్మించడానికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిధులు విడుదల చేయాలని సభాముఖంగా హామీ ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వం పదేండ్లకాలంలో ఒక్కరికి రేషన్‌కార్డు, ఇండ్లు ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ హనుమంతరావు,నల్లగొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్‌నాయక్, డీఆర్డీఓ పీడీ నాగిరెడ్డి,భువనగిరి మార్కెట్ చైర్మెన్ రేఖా బాబురావు, మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, స్థానిక మార్కెట్ కమిటీ చైర్మెన్ బీమానాయక్, శ్రీ మత్స్యగిరి ఆలయ కమిటీ చైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్‌రెడ్డి, పాశం సత్తిరెడ్డి, భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి, మండల ప్రత్యేక అధికారి జగన్నాధం, ఎంపిడిఓ జితేందర్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి అంజనీదేవి, చిట్టెది జనార్దన్‌రెడ్డి,గూడూరు శివాశాంత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, తుమ్మల యుగందర్‌రెడ్డి, బెలిదే నాగేశ్వర్, బద్దం సంజీవరెడ్డి, బోళ్ల శ్రీనివాస్, గరిసె రవి,పలుసం సతీష్, కంకల కిష్టయ్య, మామిడి సత్తిరెడ్డి, పల్సం బాలరాజ్, ఉలిపే మల్లేశం, ఉద్దగిరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

- మాతృశ్రీ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు
- విద్యార్థులు సోషల్‌మీడియాకు దూరంగా ఉండాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం



ప్రతి ఒక్క విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని, విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నతులుగా ఎదగాలని మాతృశ్రీ హైస్కూల్ డైరెక్టర్లు గూదె బాలనరసింహ,పోలగోని వెంకటేష్‌గౌడ్ అన్నారు.మండలంలోని ఆదివారం ఓంశివ ఫంక్షన్‌హాల్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు జరిగాయి.ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా' న్యూస్ సిద్ధగౌని సుదర్శన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. విద్యార్థులు తల్లిదండ్రులకు ప్రేమ ఆప్యాయతలు పంచాలన్నారు. చరవాణికి దూరంగా ఉండాలని, అలాగే బయటి ఆహార పదార్థాలలకు దూరంగా ఉంటూ, ఇంట్లోనే



తయారు చేసిన భోజనాలను తినాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థిలో ఏదో ఒక టాలెంట్ ఉంటుందని, దానిని గుర్తించి తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలన్నారు.విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ ఎం .శ్రీశైలం మాట్లాడుతూ.. వివిధ రకాలైన ఆన్‌లైన్ గేమ్‌లకు,సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు.పుస్తకాలతో ఎంతోపరిజ్ఞానం ఉంటుందని,మనకు విలువైనజ్ఞానాన్ని అందిస్తాయన్నారు. తల్లిదండ్రులతో ఎక్కువసేపు గడపాలని, ప్రేమగా మాట్లాడాలని కోరారు. డైరెక్టర్ బోనకూర మల్లేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువులతో పాటు సంస్కృతి కార్యక్రమాలు, ఆటలు, వైజ్ఞానానిక రంగంలో రాణిస్తున్నట్లు చెప్పారు.మాతృశ్రీ హై స్కూల్ నిర్వహించిన కార్యక్రమంలో తల్లి తదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయం చేశారు.అదేవిధంగా విద్యార్థులు డాన్సులు, సంస్కృతిక కార్యక్రమాలు, అందర్ని ఎంతగానో అలంకరించాయి.ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో నలంద పాఠశాల డైరెక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



అధికారులను సస్పెండ్ చేయాలని గ్రామస్తుల ధర్నా

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

పేదప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమపథకాలకు అర్హులను కాకుండా అనరులను గుర్తించిన అధికారులను సస్పెండ్ చేయాలని కోరుతూ ఆదివారం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో కొంతమంది లబ్దిదారులకు మంజూరు పత్రాలను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అందజేసి వెళ్లిన అనంతరం లబ్దిదారుల పేర్లు అధికారులు చదివి వినిపించడంతో నిజమైన అర్హులను కాకుండా అన్నారు గుర్తించారని గ్రామస్తులు పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో సమగ్ర సర్వే చేయకుండా రాత్రికి రాత్రి లబ్దిదారులను ఎంపిక చేశారని ఆరోపించారు. గుంట భూమి లేకున్నా ఉపాధి హామీ పనిచేసిన నిజమైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయభరోసా పథకాలకు అర్హులను ఎంపిక చేయకుండా, అనర్హులుగా ఉన్న ఒక ఇంట్లో ఇద్దరు, ముగ్గురు వారిని అర్హులుగా గుర్తించారని తెలిపారు. గ్రామంలో ప్రజల అందరి సమక్షంలో సమగ్ర సర్వే నిర్వహించి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



కందుల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మోత్కూర్

కందుల కొనుగోలుకేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మందులసామేలు కోరారు. ఆదివారం స్థానిక వ్యవసాయ మార్కెట్‌లోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులు తమ కందులను అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు 7550 పొందవచ్చని తెలిపారు. దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ద్వారా అన్ని వర్గాల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మార్కెట్ చైర్మెన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు, వైస్‌చైర్మెన్ లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్‌రెడ్డి,ఎండి కాజా సమరోద్దీన్, సోమ వెంకటేశ్వర్లు, బుస్స రవి,పోచం జగన్నాథం, చిత్తలూరి సోమయ్య,మార్క్‌ఫెడ్ డీఎం జ్యోతి, మార్కెట్ సెక్రెటరీ ఉమామహేశ్వరరావు, డైరెక్టర్లు డాక్టర్ లక్ష్మీనర్సింహారెడ్డి, ముత్యాలు కాంగ్రెస్ నాయకులు పైళ్ళ సోమిరెడ్డి, గుండగోని రామచంద్రుగౌడ్,మార్క్‌ఫెడ్ డీఎం జ్యోతి,సీఈఓ వరలక్ష్మి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో అంబేద్కర్‌కు, జాతీయ జెండాకు అవమానం

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటం లేకుండా జాతీయజెండాను ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆవిష్కరించారు.అంబేద్కర్ చిత్రపటం లేకపోవడంపై బీఆర్ఎస్, బీజేపీ, దళిత సంఘాల ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట ఆందోళన, బైఠాయింపు చేశారు. కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిపై వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.పోలీసుల రంగ ప్రవేశం చేయడంతో స్వల్ప తోపులాట జరిగింది. ఆందోళన కారులను అరెస్ట్ చెసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం పాండు, బీజేపీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, బీఆర్ ఎస్ నాయకులు పెంట నితీష్, నాగారం సూరజ్ పాల్గొన్నారు.

పథకాల అమలు కార్యక్రమం అంతా బోగస్సే

- ఇచ్చిన హామీలన్ని అమలు చేయాలి
- ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



నాలుగు పథకాల అమలు కార్యక్రమం అంతా బోగస్సే అని సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి విమర్శించారు. ప్రజాపాలన పథకాల్లో మండలానికి ఒక గ్రామం యూనిట్‌గా తీసుకుని లబ్దిదారుల ఎంపిక చేయడం పట్ల ఆదివారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. నిన్నటి వరకు దరఖాస్తులు తీసుకుని తెల్లారే లబ్దిదారుల ఎంపిక అంటున్నారన్నారు. రెండు సార్లు దరఖాస్తులు తీసుకుని బుట్టదాఖలు చేసి మళ్లీ దరఖాస్తులు ఎందుకన్నారు. పైరవీ చేసుకున్న వారికి మాత్రమే లబ్ది చేకూరుతుందని.. మండలానికో గ్రామం, మార్చ్ 31 అంటూ ఇంకా ప్రజలని మభ్య పెడుతున్నారన్నారు. డిసెంబర్ 9 అని చెప్పి ఇప్పుడు సంవత్సరానికి ఒక గ్రామంతో మొదలుపెట్టారని.. రాష్ట్రమంతా పూర్తి చేయడానికి ఎంత సమయం తీసుకుంటారో చెప్పాలని ప్రశ్నించారు. ఇందిరమ్మ బొమ్మ పెడితే పథకాలకు పైసలీయమని హామీలు ఎగ్గొట్టడానికే కాంగ్రెస్ , బీజేపీ లు డ్రామాలాడుతున్నారన్నారు. కాంగ్రెస్ , బీజేపీ ఇద్దరూ తెలంగాణా ద్రోహులేనన్నారు. కాంగ్రెస్, బీజేపీ ల నైజం ప్రజలకు అర్థమై తిరుగుబాటుకు సిద్ధమైతున్నారన్నారు. గ్రామ సభల ద్వారా ప్రజల వ్యతిరేకత మొదలైందని.. కాంగ్రెస్ , బీజేపీ లకు రానున్న రోజుల్లో తెలంగాణా ఉద్యమం నాటి చుక్కలే చూపిస్తారన్నారు. ప్రతిపక్షంగా ఇంకా మేము పిలుపు ఇవ్వక ముందే ప్రజలు తిరగబడుతున్నారని.. ప్రజల ఉద్యమానికి బీ ఆర్ ఎస్ నాయకత్వం వహిస్తుందన్నారు. ఇచ్చిన హామీలు డిసెంబర్ 9 సోనియా జన్మదినం అని చెప్పి రెండు బర్త్ లు పోయాక ఇప్పుడు ఒక్క గ్రామం అంటున్నారని ఏద్దేవా చేశారు. మార్చ్ 31 తరవాత అయినా పూర్తి స్థాయి పథకాల అమలు అనుమానంగానే కనిపిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని నడపడం కాంగ్రెస్ కి చేతకావడంలేదన్నారు. దోచుకోవడం కప్పం కట్టడంతోనే రేవంత్ కి సమయం సరిపోవడంలేదని ఇక పాలన ఎం చేస్తారని మండిపడ్డారు.

ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దాలన్నదే వెదిరె పూలమ్మ ఫౌండేషన్ లక్ష్యం

- వెదిరె బ్రదర్స్‌ను ఘనంగా సన్మానించిన గ్రామస్తులు

నవతెలంగాణ-మునుగోడు



కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా కొంపెల్లి పాఠశాలను అభివృద్ధి చేసేందుకు వెదిరె పూలమ్మ ఫౌండేషన్ సేవలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆ ఫౌండేషన్ చైర్మెన్ వెదిరె మెగారెడ్డి , కొంపెల్లి పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మెన్ వెదిరె విజేందర్‌రెడ్డి అన్నారు.ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయ కొత్త తీర్చేందుకు ఏర్పాటుచేసిన ప్రయివేట్ ఉపాధ్యాయురాలికి 4 నెలల జీతం రూ.60 వేలను ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంపెల్లి పాఠశాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దాలన్నదే ఫౌండేషన్ లక్ష్యమన్నారు.పాఠశాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ సుమారు రూ.3 లక్షలతో కళావేదికతో పాటు పాఠశాల ఆవరణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన సందర్భంగా ఆ గ్రామానికి చెందిన మోగుదాల శివయ్య వెదిరె బ్రదర్స్‌కు ప్రేమ్‌ను బహూకరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాల వెంకన్నయాదవ్, మక్కెన అప్పారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్‌నారాయణ , మేఘన్న అభిమాని శ్రీరామ్ ,మొగుదాల శ్యామల, జీడిమడ్ల యాదయ్య, వీరమల్ల అశోక్, బాజా మనోజ్, సంకు శంకర్, నాంపల్లి కృష్ణ, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలనలో అందరికీ సంక్షేమపథకాలు

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో అర్హులందరికీ సంక్షేమపథకాలు అందుతాయని, నిరంతర ప్రక్రియ అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం, యాదగిరిగుట్ట మండలం సైదాపూరం మొదటి విడతగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను ప్రజాపాలన గ్రామ సభ ద్వారా ఉత్తర్వులను ఆయన అర్హులైన లబ్దిదారులకు అందజేశారు. సైదాపూర్ గ్రామంలో రైతు భరోసా 918 , ఇందిరమ్మ ఇండ్లు 172, రేషన్‌కార్డ్ 91, ఆత్మీయబీమా 28 మందికి అందజేశారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్యని వారి సొంత గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు.ఆ తర్వాత ట్రాక్టర్ నడుపుతూ గ్రామ పంచాయతీ వద్దకు చేరుకుని సమావేశంలో పాల్గొన్నారు.గాంధీ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ రాజకీయ అవకాశం కల్పించిన నా సొంత గ్రామంలో ఈ పథకాలను అమలు చేసుకొని చివరి లబ్దిదారుల వరకు పథకాలను అందించే అవకాశం కలగడం చాలా సంతోషమన్నారు.రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, నిరంతర ప్రక్రియ అన్నారు.ఆలేరు నియోజకవర్గంలో 120 చెరువులు నింపితే రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి చేసుకుంటూ ముందుకు పోదామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బీర్లశంకర్, మండల నాయకులు దుంబాలవెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కానుగు బాలరాజుగౌడ్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడులలో 16 గొర్రెలు మృతి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం కాచారంకు చెందిన దడిగే ఐలయ్యో గొర్ల కాపరి ఉదయం ఐదు గంటలకు సమయాన దొడ్డి దగ్గరికి పోయేసరికి అతని 16 గొర్రెలు మృతి చెందాయి. వాటిని చూడగానే సోమ చెల్లి పోయిన గొర్ల కాపరి, సుమారుగా 1,50,000 నష్టం వాటిల్లింది.గ్రామస్తులు మృతి చెందిన గొర్రెలను పరిశీలించారు. బాధితున్ని ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొండం అశోక్‌రెడ్డి, బేజాడి కుమార్, ఇప్ప శ్రీనివాస్, బర్మా సత్తయ్య, కొండ ఉపేందర్‌రెడ్డి, ఒగ్గు వెంకటేష్, బర్మసిదులు, బాలద చంద్రమౌళి, ఇప్ప సుభాష్, దడిగే రాజయ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

50 ఏండ్ల నాటి స్నేహ వసంతం

నవతెలంగాణ-సూర్యాపేట

1975-76 సంవత్సరంలో 10వతరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం 50 వసంతాల పిదప స్నేహితులు కలుసుకొని భావోద్వేగాలతో కన్నీటి పర్యంతమైన వేదిక అనేక మధురస్మృతులతో ప్రతి ఒక్కరిని విస్మయపరిచింది. ఆదివారం స్థానిక శ్రీ శ్రీ గ్రాండ్ బ్యాంక్ విత్ హాల్ నందు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెంబర్ 2 బ్యాచ్ స్వర్ణోత్సవ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ప్రస్తుతం 65 సంవత్సరాల వయసులో ఉన్న ఆనాటి విద్యార్థిని, విద్యార్థులు కలుసుకొని అలనాటి అనుభవాలను పంచుకొని హాస్యపు జల్లులను కురిపించారు. ఈ వేదికగా వృద్ధ విద్యార్థులు 90 సంవత్సరాల తమ గురువులు ఎన్ లక్ష్మయ్య వీ దేవయ్, చిన్నయ్య సార్లను ఘనంగా సత్కరించి పాదాభివందనం చేసి గురుభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో నాటి విద్యార్థులు ఏ జ్ఞాన భాస్కర్, గుండా రమేష్, గజ్జల రవీందర్, ఎస్ రంగారావు, పద్మ, కిరణ్మయి, శారద, రేణుక, నంద్యాల దయాకర్ రెడ్డి, యామా ప్రభాకర్, సత్యం, శ్రీనివాస్, సత్తిరెడ్డి, మధు గురునాథం, సాతునూరి బిక్షం, పల్లెర్ల ప్రసాద్, తోట వెంకట రమణ, యాదగిరి, లక్ష్మినారాయణ తదితరులు 50 మంది పాల్గొని ఆనందాల వేదికగా ఆద్యంతం ఉత్సాహభరితంగా నిర్వహించారు.

ఉత్తమ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా శ్రీనునాయక్

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్ జిల్లాలో ఉత్తమ సర్కిల్ ఇన్స్పెక్టర్గా ఎంపికై ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా తుంగతుర్తి సర్కిల్ పరిధిలోని ప్రముఖులు ప్రజాప్రతినిధులు వారికి ప్రత్యేక శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శీను నాయక్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు.ప్రజలతో స్నేహపూర్వకంగా కలిసి మెలిసి సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలన్నారు.. సర్కిల్ పరిధిలో ఎలాంటి ఆటంకం కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.నేరాల అదుపునకు ప్రజల సహకారం ఎంతో అవసరమని ప్రధాన కూడలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు సర్కిల్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని మరింత బాధ్యతను పెంచిందని అన్నారు.అదేవిధంగా తుంగతుర్తి సర్కిల్ పరిధిలోని సిఐ కార్యాలయంలో పనిచేసే మద్దెల అశోక్‌గౌడ్‌కు ఉత్తమ రైటర్ అవార్డు లభించడం జరిగిందన్నారు.ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని మరింత బాధ్యతలు పెంచిందని అన్నారు.



కరీంనగర్ కలెక్టర్‌పై మంత్రి పొంగులేటి అనుచిత వ్యాఖ్యల పట్ల ఖండన

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతిపై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలంగాణ హోమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చినుకని శివప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.కరీంనగర్‌లో శనివారం కేంద్రమంత్రి పర్యటనలో భాగంగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టర్ పమేలసత్పతిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరి కాదన్నారు. కలెక్టర్‌పై మంత్రి ఆ వ్యాఖ్య లను వెనక్కి తీసుకోవాలని కోరారు.

ఉత్తమ అధికారులుగా అవార్డులు అందుకున్న అధికారులు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ప్రజలకు అందుబాటులో ఉండి మంచి సేవలందించినటువంటి కొండమల్లేపల్లి మండల ఎంపీడీవో బాలరాజ్ రెడ్డి ని, ఎస్సై రామ్మూర్తినీ డిప్యూటీ తాసిల్దార్ ప్రశాంతుల సేవలను గుర్తించి ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా పరేడ్ గ్రౌండ్లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పి శరత్ చంద్ర పవర్ చేతుల మీదుగా ఉత్తమ ఎంపీడీవో గా బాలరాజు రెడ్డి నీ, ఉత్తమ ఎస్సైగా రామ్మూర్తినీ ,ఉత్తమ డిప్యూటీ తాసిల్దార్గా ప్రశాంతులకు, ఉత్తమ అవార్డు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కొండమల్లేపల్లి మండలంలోని పలువురు రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులు ప్రజలు ఉత్తమ అధికారులకు అభినందనలు తెలిపారు.

కేవీకే శాస్త్రవేత్తలకు, ఆరోగ్యమిత్రకు ప్రశంసాపత్రం

నవతెలంగాణ-గరిడేపల్లి



మండలంలోని గడ్డిపల్లి కృషి విజ్ఞాన్ కేంద్రంలో పనిచేస్తున్న శాస్త్రవేత్తలు, కల్మ ల్ చెరువు గ్రామంలో పనిచేస్తున్న ఆరోగ్య మిత్రకు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం సూర్యాపేటలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్యాలాల్ పవర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు పొందారు. కెవికెలో పనిచేస్తున్న సస్యరక్షణ శాస్త్రవేత్త డి ఆదర్శ్ తో పాటు పట్టు విభాగ శాస్త్రవేత్త డాక్టర్ టి మాధురి అందించిన సేవలను గుర్తించి ప్రశంసా పత్రాలను అందజేశారు. దీంతోపాటు మండలంలోని కల్మలచెరువు గ్రామంలో ఆరోగ్య మిత్రగా గత 17 సంవత్సరాలుగా పనిచేస్తున్న గురు ప్రసాద్ కు అందించిన సేవలకు గాను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు నిరంతరం పక్రియ

- నల్లగొండ జిల్లా నోడల్ అధికారి అనితారామచంద్రన్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి,నల్గొండ జిల్లా నోడల్ అధికారి అనితా రామచంద్రన్ అన్నారు .రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన ఈ 4 పథకాల అమలులో భాగంగా ఆమె నల్గొండ జిల్లా నల్గొండ మండలం,గుండ్లపల్లి గ్రామంలో ఈ 4 పథకాల కింద లబ్దిదారులకు మంజూరు ఉత్తర్వులను అందజేశారు. 115 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు, మంజూరు ఉత్తర్వులను అందజేయగా, 90 మందికి రేషన్ కార్డులు ,ఆత్మీయ భరోసా కింద 12మందికి, అలాగే రైతు భరోసా కింద 652 మంది రైతులకు లబ్దిని చేకూర్చే పత్రాలను కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ఆమె అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో నోడల్ అధికారి అనితా రామచంద్రన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా గణతంత్ర దినోత్సవం రోజున ఆదివారం అట్టహాసంగా పై నాలుగు పథకాలను అన్ని జిల్లాలలో ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ పథకాల కింద లబ్ది రానివారు బాధపడాల్సిన అవసరం లేదన్నారు.ఈ అన్ని పథకాలు నిరంతరం కొనసాగుతాయని, వీటికి ఎలాంటి ఆఖరి తేదీ అన్నది లేదని తెలిపారు.గుండ్లపల్లి గ్రామంలో ఇండ్లు మంజూరు చేసిన 115 మంది లబ్దిదారులు త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలని, 6 నెలల్లో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి గృహప్రవేశాలకు వస్తామని అన్నారు .అలాగే నిరుపేదలు, కార్డు లేనివారికి 90 మందికి గుండ్లపల్లిలో రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని, వారందరికీ ప్రతినెల ప్రభుత్వం రేషన్ అందిస్తుందని తెలిపారు. 2023- 24 సంవత్సరంలో ఉపాధి హామీ జాబు కార్డు కలిగి ఉండి నెలకు కనీసం 20 రోజులు పని చేసిన 12 మందికి గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయభరోసా కింద ఒక్కో విడత రూ.6000 చొప్పున 12 వేల రూపాయలను వ్యవసాయకూలీలకు ఆర్థికసాయం అందజేస్తామన్నారు. రైతుభరోసాలో భాగంగా 652 మంది రైతులకు సంవత్సరానికి రూ.12000 చొప్పున ఆర్థికసాయం అందిస్తామన్నారు.రేపటి నుండే వారి వారి అకౌంట్లో డబ్బులు జమవుతాయన్నారు. ఈ మొత్తంతో రైతులు వారి వ్యవసాయ కార్యక్రమాలకు వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాలను గుండ్లపల్లిలో పండుగవాతావరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమాలను ప్రారంభానికి రావడం సంతోషంగా ఉందని తెలిపారు.



పేదల కండ్లలో ఆనందం కలిగినప్పుడే పండుగ: కలెక్టర్ ఇలా త్రిపాఠి

పేదలకండ్లలో ఆనందం కలిగినప్పుడే పండుగని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు .ఇలాంటి పండుగ వాతావరణం గణతంత్ర దినోత్సవం రోజు రాష్ట్రవ్యాప్తంగా కలిగిందని, రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కింద నిరుపేదలకు లబ్ది కలిగించడం సంతోషమని తెలిపారు.గుండ్లపల్లి గ్రామంలో అత్యంత నిరుపేదలు, వెనుకబడిన వారు ఉన్నందున ఈ గ్రామాన్ని ఎంపిక చేయడం జరి గిందని, ఇందులో భాగంగా 115 మందికి ఇండ్లు, 90 మందికి రేషన్ కార్డులు ,652 మందికి రైతు భరోసా, 12 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద మంజూరు పత్రాలు ఇవ్వడం జరిగిందని వెల్లడించారు .ఇవి నిరంతర ప్రక్రియ అని,కొనసాగుతాయని, రానివారు ఎవరు కంగారు పడాల్సిన అవసరం లేదని తెలిపారు.అన్ని పథకాలు ఎలాంటి వ్యత్యాసం లేకుండా, పక్షపాతం లేకుండా స్యాచురేషన్ పద్ధతిలో అందిస్తున్నామని తెలిపారు. ఇంటి స్థలం ఉన్న వారికి మొదటి విడుతన ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, అనంతరం మిగతా వారికి కూడా మంజూరు చేస్తామని వెల్లడించారు.అంతకుముందు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోస్గి మండలం చంద్రవంచలో ప్రారంభించిన నాలుగు పథకాల ప్రారంభ కార్యక్రమాలను ఆన్‌లైన్ ద్వారా ప్రజలు తిలకించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి డీఆర్‌డీఏ పీడీ శేఖర్‌రెడ్డి,మున్సిపల్ వైస్‌చైర్మెన్ అబ్బగోని రమేష్‌గౌడ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నిజమైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందజేస్తాం

- ప్రజలు గందరగోళం పడొద్దు: ఎమ్మెల్యే వేముల వీరేశం



నవతెలంగాణ-నకిరేకల్

ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మక పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలు నిజమైన లబ్దిదారులకు అందజేస్తామని, ప్రజలు ఎవ్వరు గందరగోళపడొద్దని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని నెల్లిబండ గ్రామంలో సంక్షేమ పథకాల లబ్దిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారి కళ్ళల్లో ఆనందం చూడటమే ప్రభుత్వ లక్ష్యం పేర్కొన్నారు. ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇండ్లను మంజూరు చేయిస్తామన్నారు. మండలంలోని ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ప్రభుత్వం తీసుకుందని దానిలో భాగంగా నకిరేకల్ మండలంలో నెల్లిబండ గ్రామాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. తమకు ప్రొసీడింగు పత్రాలు అందజేయలేదని ప్రజలు ఆందోళన చెందవద్దన్నారు. అర్హులైన వారు ఎంతమంది ఉన్నా వారందరికీ ఇప్పించే బాధ్యత తనదేనన్నారు. నాడు రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చారని, ప్రస్తుతం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఇండ్లను ఇస్తున్నారన్న విషయాన్ని గుర్తు చేశారు. అనంతరం లబ్దిదారులకు ప్రొసీడింగు పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, టిపిసిసి మేనిఫెస్టో కమిటీ సభ్యులు చామల శ్రీనివాస్, మునిసిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ఎస్. కిరణ్ కుమార్, తహసిల్దార్ ఎస్. కె . జమీరుద్దీన్, ఎంపీడీవో చంద్రశేఖర్, డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు హరిత, మండల వ్యవసాయ అధికారి జానీమియా ఏపీవో రమణయ్య గ్రామ కార్యదర్శి సరస్వతి, నాయకులు యానాల శేఖర్ రెడ్డి, ముసుకు పుల్లయ్య, ఆడెపు రాఘవులు, బుడిగే సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

శక్తివంచన లేకుండా గ్రామాల అభివృద్ధికి పాటుపడతా

నవతెలంగాణ-వేములపల్లి



శక్తి వంచన లేకుండా గ్రామాల అభివృద్ధికి పాటుపడతానని ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అన్నపురెడ్డిగూడెం గ్రామంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు సమన్వయంతో పని చేయాలన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. నిరంతర ప్రక్రియ అని అర్హులైన వారు దరఖాస్తు చేసుకున్నట్లయితే పరిశీలించి అందిస్తామన్నారు. గ్రామంలో 46 మంది లబ్దిదారులకు గాను 16 మందికి రేషన్ కార్డులు, 240 మందికి గాను నూటముప్పై ఐదు మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు, 21 మంది లబ్దిదారులకు ఆత్మీయ భరోసా, అర్హత ఉన్న రైతులు అందరికీ రైతు భరోసా అందిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఏలాంటి విభేదాలు సృష్టించవద్దని, పార్టీ ఆదేశాలను ధిక్కరిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్, స్పెషల్ ఆఫీసర్ బి శ్రీనివాసరావు, పిఎసిఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్, ఎమ్మార్వో పుష్పలత, ఎమ్మార్వో పుష్పలత ఎండిఓ శారదా దేవి, నాయకులు కృపయ్య, మెండే లింగ నరసయ్య, మెండే శీను, సంద్రాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పాక్స్ పాలకవర్గ సమావేశం

నవతెలంగాణ-త్రిపురారం

త్రిపురారం లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం లో పాక్స్ చైర్మన్ జయరాం నాయక్ అధ్వర్యంలో ఆదివారం పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ పాలకవర్గం పాలన చేపట్టి 5ఏళ్లు పూర్తి కావస్తున్న సమయంలో సహకార సంఘం ను లాభాల బాటలో నడిపిస్తూ రైతులకు దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలు మంజూరు చేస్తూ గత పాలక మండలి పాలన లో 4 కోట్లు ఉన్న ఆదాయం మా పాలన లో 6 కోట్లకు చేర్చమని అన్నారు. ఈ ఐదేళ్ల పాలన లో ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా వచ్చిన లాభం 80 లక్షలు అని తాము పాలన చేపట్టిన తరువాత 55 లక్షల వ్యయం తో నూతన బిల్డింగ్ నిర్మాణం చేసి బెజ్జికల్, రాగడప లో ఉన్న పాక్స్ కార్యాలయాలను బాగు చేసినట్లు తెలిపారు. పాత సహకార సంఘం భవనం , పాత గోదాం ను కూల్చి నాబార్డు లో జీరో వడ్డీకి నూతన బిల్డింగ్, గోదాం కోసం పాలక వర్గ%శీ% తీర్మానం చేసి%శీ%దని దానిపై కొందరు ఆరోపణలు చేయడం మంచిది కాదని అన్నారు. రైతుల కోసం పాక్స్ పని చేస్తుంది తప్పక ఒక్కరి స్వార్థం కోసం పని చేయదని సహకార సంఘం డైరెక్టర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లను, అనుములవెంకట్ రెడ్డి, సైదా నాయక్, మజ్జిగపు వెంకట్ రెడ్డి, అలివేలు, నూనె చెన్నాలు, నాగేందర్, కార్యాలయ సిబ్బంది సైదులు, గౌతమ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల మంజూరు పత్రాల అందజేత

నవతెలంగాణ-త్రిపురారం

త్రిపురా రం మండలం కంపాలపల్లి లో తెలంగాణ ప్రభుత్వం అమలు చేసే రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమంను అధికారులు, మండల నాయకులు కలిసి ప్రారంభించారు. ఆదివారం కంపాల పల్లి లో ఎంపిడిఓ విజయ కుమారిఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా ప్రత్యేక అధికారి లీల హాజరై తెలంగాణ ప్రభుత్వం అమలు చేసే రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రారంభించారు. మండలం లో కంపలపల్లి నీ పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం తో ఈ గ్రామం లో నూతన రేషన్ కార్డులు 97, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా-6 ,రైతు భరోసా బి642 ఇందిరమ్మ ఇళ్లు బి 70 మందికి ప్రొసీడింగ్ లను లబ్దిదారులకు అందజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఏర్పాట్లు సరిగా లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బంది పడ్డారు కూర్చోవడానికి కుర్చీలు లేకపోవడం తో కొంత అసౌకర్యానికి గురయ్యారు. అధికారులు మాత్రం ఎలాంటి ప్రత్యేక ఏర్పాట్లు చేయకపోవడంతో గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని ఇలానేనా నిర్వహించేదని గుసగుసలాడుకుంటున్నారు. ఈ కార్యక్రమం లో మండల తహసీల్దార్ ప్రమీల , మండల విద్యాఅధికారి రవి, వ్యవసాయ శాఖ అధికారి పార్వతి చౌహన్, నాగరాజు, స్వాతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుచ్చి రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడు బిట్టు రవి కుమార్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ బూసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మాజీ పాక్స్ చైర్మన్ అనుముల నర్సి రెడ్డి,నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి,అశోక్ గౌడ్,రామకృష్ణముదిరాజ్,నరసింహ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పరమేశ్ గౌడ్, మాజీ సర్పంచి చిమట మట్టయ్య,తుమ్మల రవి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

గజ్జలశృతికి జిల్లా ద్వితీయ బహుమతి అందజేత

నవతెలంగాణ-మునుగోడు

ప్రస్తుత సమాజంలో పాఠశాలలో చదివె విద్యార్థులు కూడా మాదక దవ్యాలకు (డ్రగ్స్‌కు) అలవాటైపోయి జీవితాలు నాశనం చేసుకుంటున్నారు అని నల్లగొండ జిల్లా పోలీసు శాఖ జిల్లా సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ శరత్ చంద్ర పవర్ అధ్వర్యంలో నిర్వహించిన ఉపన్యాస, వ్యాసరచన , పాటల పోటీలో ద్వితీయ బహుమతికి ఎంపికైన గజ్జల శృతికి ఆదివారం 76 గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ బహుమతి అందజేసి, శృతి తో పాటు జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి , గైడ్ టీచర్ గేర నరసింహ ని అభినందించారు .

జిల్లా అవార్డులు అందుకున్న విద్యార్థులు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

మిషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ మాదకద్రవ్యాల నిర్మూలనపై ఈనెల 24వ తేదీన జిల్లా విద్యాశిక్షణ సంస్థ డైట్ కార్యాలయం నందు జిల్లా స్థాయిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నిర్వహించినటువంటి ఉపన్యాస, వ్యాసరచన, పాటల పోటీల్లో కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు బొడ్డుపల్లి స్పందన ఉపన్యాసం లో జిల్లా ప్రథమ స్థానంలో ప్రతిభ కనబరచాగా, వ్యాసరచనలో మహియ నిషాద్, పాటల పోటీల్లో ఆర్. అలేఖ్య లు జిల్లాస్థాయిలో ద్వితీయ ప్రతిభ కనబరచడంతో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పరేడ్ గ్రౌండ్ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పి శరత్చంద్ర పవర్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి చేతులమీదుగా విద్యార్థులు ప్రశంస పత్రాలు, మెమొంటోళ్లు అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచినటువంటి విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. నాగేశ్వరావు నాయక్, ఉపాధ్యాయులు, పలువురు నాయకులు, అధికారులు, ప్రజలు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-క్లాక్‌టవర్

నల్లగొండ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని పానగల్ రోడ్డు 19 వ వార్డులోని అమూల్య కాలనీలో పార్కు సుందరీకరణ, సీసీ రోడ్ల నిర్మాణానికి ఆయన కాంగ్రెస్ పట్టణఅధ్యక్షులు గుమ్ముల మోహన్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కౌన్సిలర్ గోగుల రాములమ్మలతో కలిసి శంకుస్థాపన చేశారు. అమూల్య కాలనీ పార్కు అభివృద్ధికి, సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడానికి మరియు కాలనీలో సీసీరోడ్ల నిర్మాణానికి మున్సిపల్ నిధుల నుండి కేటాయించామని తెలిపారు. పానగల్ రోడ్డు ప్రాంతం శరవేగంగా విస్తరిస్తున్నందున నూతనంగా ఏర్పడిన కాలనీలలో అండర్ గ్రౌండ్ డ్రయినేజీల నిర్మాణం, సీసీ రోడ్ల నిర్మాణం మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో చేపట్టినట్లు తెలిపారు. నల్లగొండ పట్టణంలో అంతర్గతడ్రయినేజీల నిర్మాణం మొదటగా 19 గా వార్డులోనే ప్రారంభించి దాదాపు పూర్తి దశకు చేరుకున్నాయని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులు చేపట్టిన కాలనీలలో సీసీరోడ్ల నిర్మాణం కూడా పూర్తి చేస్తామని తెలిపారు. నల్లగొండ మున్సిపాలిటీని మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో అభివృద్ధి పథంలో తీసుకుపోవడానికి భవిష్యత్తులో మరోమారు మున్సిపాలిటీలో కాంగ్రెస్‌ను పట్టణ ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ పాలకవర్గం విజయవంతంగా పూర్తవుతున్న సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌చైర్మెన్ అబ్బగోని రమేష్‌గౌడ్, స్థానిక కౌన్సిలర్ గోగుల రాములమ్మలను అమూల్య కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్‌రెడ్డి, వార్డు నాయకులు గోగుల గణేష్,కొప్పు శ్రీకాంత్, కొండేటి నరేష్,నర్సిరెడ్డి, కొప్పు కృష్ణ, యాట వీరారెడ్డి, విజయ్,శేషుకుమార్, సుజాత, స్వప్నప్రసన్న, రేణుక, అమూల్య కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అంబటి అంజయ్య, ఉపాధ్యక్షులు తరాల పరమేశ్‌యాదవ్, సలహాదారులు కక్కిరేణి శ్రీనివాస్, తండు భానుప్రకాష్‌గౌడ్, గుండగోని యాదయ్య, లక్ష్మణమూర్తి, రేణుక, కున్‌రెడ్డి నర్సింహారెడ్డి, కాసరాజు సైదులు, శంకర్‌బాబు, భుజంగరావు, వీరారెడ్డి, ముక్కాముల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-సూర్యాపేట

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాల్లో, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, స్వచ్చంద సంస్థలు, తదితరులు ఘనంగా నిర్వహించారు.

రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆవిష్కరించారు. అదేవిధంగా నూతనంగా ఏర్పాటు చేసిన ఆటో యూనియన్ జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించి జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించారు.

భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గాంధీ పార్కులో వర్తక సంఘం కార్యదర్శి బొమ్మిడి రవీందర్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ పివిసి అధినేత మీలా మహదేవ్, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి పిసిసి నాయకులు కొప్పుల వెనారెడ్డి, కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజద్ అలి , కక్కిరేణి చంద్రశేఖర్, మంచాల రంగయ్య, సింగిరి కొండ రవీందర్, చల్లా లక్ష్మయ్య, గుండా శ్రీధర్, వెన్న రామచంద్ర రెడ్డి, మిరియాల రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద దిగుమతి హమాలి యూనియన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో జాతీయ పతకాన్ని వేనారెడ్డి ఆవిష్కరించారు. అదేవిధంగా మహాత్మా గాంధీ విగ్రహం వద్ద మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో పాల్గొని జాతీయ పతకవిష్కరణ చేశారు.

మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన త్రివర్ణ పతాకాన్ని కమిషనర్ శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ,శానిటరి ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, మాజి మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు ,మాజీ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్థానిక గ్రేడ్1 గ్రంథాలయంలో జాతీయ పతాకాన్ని జిల్లా గ్రంథాలయా చైర్మన్ వంగవీటి రామారావు ఆవిష్కరించి మాట్లాడారు. పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి, పోతు భాస్కర్, దశరథ, శనగాని రాంబాబు గౌడ్ తదితరులు ఉన్నారు. స్థానిక కిరాణం ఫ్యాన్సీ మర్చెంట్ అసోసియేషన్ భవన్‌లో వేడుకలను పురస్కరించుకోని అధ్యక్షులు రామచంద్రా రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం(రెడ్ హౌస్)లో జాతీయ పతాకాన్ని గ్రంథాలయా జిల్లా చైర్మన్ వంగవీటి రామారావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్,పట్టణ అధ్యక్షుడు అంజాద్ అలీ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్ పాల్గొన్నారు. జాతీయ పతాకాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అనంతల మల్లేశ్వరి, ఏ టు సి ప్రాంతీయ అధ్యక్షులు దంతాల రాంబాబు, బొమ్మగాని శ్రీనివాస్,



సూర్యాపేట

ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, నీలా శ్రీనివాస్ పాల్గొన్నారు. భాజపా కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు ముచ్చన్నెల జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టు కొండ సత్యనారాయణ, నాయకులు సంకినేని వరుణ్‌రావు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు అబిద్, సలిగంటి వీరేందర్, చల్లమల్ల నర్సింహ్మా మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు. పార్టీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారబోయిన కిరణ్ కుమార్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ గౌడ్, జాటోత్ శీను నాయక్ ,దేవత సతీష్ ,భరత్, ప్రవీణ్ ,వెంకట్ కార్యకర్తలు పాల్గొన్నారు. ది సిమెంట్ ఐరన్ హార్డ్‌వేర్ పెయింట్ ప్లైవుడ్ డెకోలం అండ్ శానిటరీ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ అధ్యక్షులు సంకినేని గోపాలరావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శులు తల్లాడ వెంకటేశ్వర్లు, సోమ దయాకర్, కోశాధికారి నల్లపాటి శ్రీకాంత్, పర్వతం మదనాచారి, శ్రీ రామదాసు వెంకటాచారి, కందిబండ శ్రీనివాస్, వీర్లపాటి శ్రీనివాస్, పూర్ణ, ఫిరోజ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎందరో అమరుల త్యాగ ఫలితమే దేశానికి స్వాతంత్రం వచ్చింది అని లయన్స్ కంటి హాస్పటల్ చైర్మన్ దోసపాటి గోపాల్ అన్నారు. జమ్మిగడ్డ లయన్స్ కంటి హాస్పటల్లో జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చిలుముల శ్రీనివాస్ రెడ్డి, మర్రు హనుమంతరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పల రాజేంద్రప్రసాద్, డాక్టర్ క్రాంతి,మేనేజర్ తల్లాడ మల్లికార్జున్, లయన్స్ కంటి హాస్పటల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో..

గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీస్ కార్యాలయం నందు జాతీయ జెండాను జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి,డిఎస్పీ లు రవి, నరసింహ చారి, స్పెషల్స్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, రూరల్ సిఐ రాజశేఖర్, పోలీసు సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్,ఆర్.యసై లు సురేష్, అశోక్, సాయిరాం, సిబ్బంది పాల్గొన్నారు.

అలాగే మన అమ్మ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆస్పత్రి వద్ద ఆర్థోపెడిక్ ప్రముఖ వైద్యులు డాక్టర్ సుధీర్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. నిర్మల హాస్పిటల్ వెనుక, గణేష్ నగర్ 42వ వార్డులో నేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ వార్డు కౌన్సిలర్ అంగిరేకుల నాగార్జున రాజశ్రీ జెండా ఆవిష్కరించారు. పట్టణ లైట్ మోటర్ వెహికిల్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ వద్ద అధ్యక్షులు పెరుమాళ్ల ప్రవీణ్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జంగం మహేష్, చింత ప్రదీప్, కప్పల ఉపేందర్, షేక్ షారుక్,డిజె కరుణాకర్, గోదాల సైదులు, టిఆర్ ఎస్ సైదులు, కోడి సైదులు, మొండికత్తి వెంకన్న, పాపయ్య, చిన్ని, బడుగుల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్:గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సునీత, పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఎస్సై మహేంద్రనాథ్, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్ పర్సన్ నాగం జయసుధ, మండల విద్యాశాఖ కార్యాలయంలో విద్యాశాఖ అధికారి బి.రాములు నాయక్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఆశితారెడ్డి పశువైద్యశాలలో డాక్టర్ రవి, విజయ మేరీ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సబీన, సమత పారామెడికల్ కళాశాలలో కరస్పాండెంట్ డాక్టర్ నాగులు మీరా, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాగం సుధాకర్ రెడ్డి, బిఆర్ఎస్ కార్యాలయంలో మున్న మల్లయ్య యాదవ్, రైతు చికెన్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పతాకాన్ని ఎస్ఐ మహేంద్ర నాథ్ ఆవిష్కరించారు వీటితోపాటు వివిధ పంచాయతీ వివిధ గ్రామాలకు పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

మద్దిరాల: డెబ్బై ఆరవ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు.తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అమీన్ సింగ్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సత్యనారాయణ రెడ్డి, వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏ ఓ అనీసా రూహీ, వెలుగు కార్యాలయంలో ఏపీఎం మైసయ్య, కాంగ్రెస్ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు, బీజెపి కార్యాలయంలో ఆపార్టీ మండల అధ్యక్షుడు వద్దాణం కిరణ్, బిఆర్ఎస్ కార్యాలయంలో ఆపార్టీ అధ్యక్షుడు ఎస్ ఏ రజాక్, మండలకేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సై వీరన్నలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

జాతీయ జెండాకు అవమానం

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో పంచాయతీ సెక్రటరీ స్వామి జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జాతీయ జెండా తలక్రిందులుగా ఉన్న విషయాన్ని గుర్తించక జెండా ఆవిష్కరణ చేశారు. దాన్ని గమనించిన సదరు అధికారి తేరుకొని వెంటనే జాతీయ జెండా క్రమ పద్ధతిలో ఉంచి మళ్ళీ ఆవిష్కరించారు.

రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి

- ఎస్ఐ చలిగంటి నరేష్, మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్ గౌడ్, త్రిపురం అంజన్‌రెడ్డి

నవతెలంగాణ-గరిడేపల్లి



రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని గరిడేపల్లి ఎస్ఐ చలిగంటి నరేష్,మాజీ జడ్పిటిసి పెండ శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు త్రిపుర అంజన్ రెడ్డి అన్నారు.76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గరిడేపల్లి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.తల సేమియా బాధితుల కోసం సికిల్ సెల్ సొసైటీ ఖమ్మం వారి సహకారంతో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి యువత ముందుకొచ్చి ఇంతటి గొప్ప కార్యక్రమం నిర్వహించినందుకు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. రక్తదానం చేసిన వారికి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఫ్రూట్స్ పంపిణీ చేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు కానుగు హుస్సేన్, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు పిట్ట సైదులు,యూత్ సభ్యులు నకిరేకంటి సతీష్,కొత్తపల్లి రవి,చామకూరి నరేష్,నకరికంటి రవి,వీరేందర్,శేఖర్,బచ్చలకూరి నాగార్జున,నందిపాటి రవి,నవీన్,గుడిపురి వినేష్,బ్లడ్ శాంపిల్స్ అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బరిగల విజయ్ కుమార్,మాతంగి గోపి బాబు,గుండు సైదులు,కొప్పుల శ్రీనివాస్ రెడ్డి,మచ్చ హుస్సేన్,మాచర్ల రవి,చామకూరి అనిల్,నందిపాటి రవీందర్,మచ్చ నగేష్,కర్నే లక్ష్మీనారాయణ,జలంధర్,పిట్ట శ్రీను,నాగార్జున,కొత్తపల్లి పవన్,నందిపాటి అరవింద్,పిట్ట నాగరాజు,మాతంగి దావీదు,పలువురు యువకులు పాల్గొన్నారు

అధికారులను అడ్డుకున్న గ్రామస్తులు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా పథకాల అమలులో భాగంగా ఆదివారం మండలంలోని కొ తులాపురం గ్రామంలో లబ్దిదారుల మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమంలో లబ్దిదారులు, ప్రజలు అధికారులను నిలదీశారు.కొత్తలాపురం గ్రామంలో మొదటి విడత కింద 44 మందికి ఇందిరమ్మ ఇండ్లు,87 మందికి



రేషన్ కార్డులు,43 మందికి ఆత్మీయ భరోసా పథకాలకు అర్హులని మంజూరు పత్రాలు పోలీస్ పహారా మధ్య పంపిణీ చేశారు.గుంట భూమి లేనందుని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఎంపికైన తాము ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అర్హులం ఎందుకు కాదంటూ అధికారులను లబ్దిదారులతో పాటు గ్రామస్తులు నిలదీశారు.ఆయా పథకాల్లో ఎంపికైన లబ్దిదారులు అనర్హులే అధికంగా ఉన్నారంటూ ప్రజలు ఆరోపించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ జయశ్రీ, తహసీల్దార్ కృష్ణ ఎంపీడీవో ప్రమోద్‌కుమార్, ఎంపీఓ నరసింహారావు, ఏపీవో ప్రశాంతి పంచాయతీ కార్యదర్శి దశరథ తదితరులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

- ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

గణతంత్ర దినోత్సవ వేడుకలను నాగార్జునసాగర్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. నందికొండ మునిసిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల కొండ అన్నపూర్ణ జాతీయ జెండాను ఆవిష్కరించగా ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీను, కౌన్సిలర్లు పాల్గొన్నారు. నందికొండ మున్సిపాలిటీ పాలకవర్గం పదవీకాలం పూర్తి అవుతుండడంతో జాతీయ జెండా ఆవిష్కరణ ప్రాముఖ్యతను సంతరించుకుంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీధర్‌రావు సాగర్ ప్రాజెక్ట్ సూపర్డెంట్ కార్యాలయంలో, నాగార్జునసాగర్ ప్రధాన డ్యాంపై, డ్యామ్ భద్రత కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. బుద్ధవనం ప్రాజెక్టులో ఓఎస్డి సుధాన్ రెడ్డి, ఈవో శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక అటవీశాఖ కార్యాలయంలో ఎఫ్‌డిఓ సంగీత, టూరిజం విజయ విహార్ అతిథి గృహంలో మేనేజర్ కిరణ్ కుమార్, లాంచి యూనిట్లో హరియా నాయక్, కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో సీఎం ఓ డాక్టర్ హరికృష్ణ, టీఎన్జీవో కార్యాలయంలో రాములు, స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సిఐ బీసన్న, ఎస్ఐ సంపత్ గౌడ్లు, బీసీ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ రాజశేఖర్, జెన్కో కార్యాలయంలో సిఇ మంగేష్ నాయక్‌లతో పాటు నంది కొండ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో, పాఠశాలలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

పెద్దవూర: మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలాల్లో, ప్రభుత్వ ప్రయివేట్ కార్యాలయాలలో ఆదివారం 76 వ ఘనతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించచారు. ఈసందర్భంగా తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ సరోజపావని, ఎంపిడీ ఓ కార్యాలయంలో సుదీర్ కుమార్, విద్యావనరుల కేంద్రంలో ఎంఈఓ తరిరాము, పీఏసీఎస్ కార్యాలయం లో చైర్మెన్ గుంటుక వెంకట్ రెడ్డీ, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లో డాక్టర్ నగేష్, గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి విజయ్ కుమార్, మహిళా సమాఖ్యకార్యాలతదితరులు ఉన్నారు. యంలో ఏపీఎం లలిత జాతీయ జెండాలను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ దండ శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ పబ్బు యాదగిరి,సూపర్ వైజర్ సువర్ణ కుమారి, మాజీ ఎంపీటీసీ పులిమాల కృష్ణారావు,సామాజిక కార్యకర్త తగరం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పంపిణీ ఈ నాలుగు పథకాలను 76 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మండలంలోని జువ్వి గూడెం గ్రామంలో ప్రారంభించారు. లబ్దిదారులకు మంజూరుపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్దిదారునికి పథకాలు అందించే విధంగా ఇటు అభివృద్ధిని అటు సంక్షేమాన్ని ప్రజలకు అందించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇందిరమ్మ ప్రజాపాలనను తీసుకొస్తుందని తెలియపరిచారు. నాలుగు పథకాల్లో భాగంగా రైతు భరోసా కింద గ్రామంలో 360మంది రైతులకు 870 ఎకరాలకు సీజన్‌కు రూ.52,20000, రేషన్ కార్డులలో భాగంగా 165 మందికి, ఆత్మీయభరోసా కింద 42 మందికి 217 మందికి ఇందిరమ్మ ఇండ్లకు గాను మంజూరు ఉత్తర్వులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అశోక్‌రెడ్డి మండల ప్రత్యేక అధికారి చరిత, ఎంపీడీవో ఉమేష్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు ,కాంగ్రెస్ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య, మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య, పుల్లెంల అచ్చాలు, సట్టు సత్తయ్య , నార్కట్‌పల్లి పట్టణ అధ్యక్షులు జెర్రిపోతుల భరత్ పాల్గొన్నారు.గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా నార్కట్‌పల్లిలో ఎస్సీ కాలనీలో గల కమ్యూనిటీ హాల్లో కుట్టు మిషన్ శిక్షణ మహిళా అభ్యర్థులకు కబడ్డీ పోటీలను ఆదివారం మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య యాదవ్ నిర్వహించారు.అనంతరం బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కుట్టు మిషన్ శిక్షణ అభ్యర్థులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ విద్యా సంస్థలు, , ప్రైవేట్ విద్యా సంస్థలు, వివిధ పార్టీల కార్యాలయాలు, ఆసుపత్రులు, కర్మాగారాలలో పార్టీలకు, కుల మతాలకు అతీతంగా పేద ,ధనిక, స్త్రీ,పురుష, చిన్న ,పెద్ద తారతమ్య భేదాలు లేకుండా జెండా పండుగను ఘనంగా జరుపుకున్నారు. స్థానిక తహసీల్దార్ ,మండల పరిషత్తు కార్యాలయలలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో ఉమేష్ కార్యాలయ సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు, మీడియా మిత్రుల సమక్షంలో జెండాను ఎగురవేయగా, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై క్రాంతికుమార్, పోలీస్ సిబ్బంది, బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే



చిరుమర్తి లింగయ్య, పార్టీ నాయకులు, స్థానిక జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో హెచ్‌ఎం రాములు, స్థానిక మహాత్మా జ్యోతిబాపూలే బాలుర పాఠశాలలో ప్రిన్సిపల్ మైనం ప్రవీణ, మహాత్మ జ్యోతిబాపూలే కళాశాలలో ప్రిన్సిపాల్ మదనాచారి, స్థానిక ఎస్‌పీఆర్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, చేతన స్కూల్‌లో ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి, మహాత్మా హైస్కూల్‌లో కొప్పు వాణి లింగస్వామి, లిటిల్‌ఏంజెల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ అశోక్, ఎల్లారెడ్డిగూడెం కృష్ణవేణి రెసిడెన్షియల్ స్కూల్‌లో చెన్నై గౌడ్ తదితరులు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.

అదేవిధంగా మండలంలోని షాపల్లి గ్రామానికి చెందిన గోలి శ్రావణి మండలకేంద్రంలోని ఆదరణ అనాథ వృద్ధాశ్రమానికి పండ్లు, చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నార్కట్‌పల్లి మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్యయాదవ్, వృద్ధాశ్రమ సిబ్బంది, నిర్వాహకులు పాల్గొన్నారు.

నాంపల్లి: రిపబ్లిక్ డే వేడుకలను నాంపల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాంపల్లి మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ గుగులోతు దేవ సింగ్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో మేరీ స్వర్ణకుమారి, సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఎస్ టి ఓ ప్రసన్న కమార్, నాంపల్లి, పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ శోభన్ బాబు, నాంపల్లి, పసునూరు, ముష్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయులు అజయ్ కుమార్, మల్లికార్జునరావు, శ్రీనివాసరావు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్‌రెడ్డి, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు, అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాల వద్ద ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

విద్యార్థులకు నోటుబుక్స్, మహనీయుల ఫోటోలు అందజేత

గణతంత్ర దినోత్సవ సందర్భంగా నాంపల్లి మండలంలోని గట్ల మల్లేపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ సభ్యులు నాంపల్లి సతీష్ నోట్ బుక్స్, మహనీయుల ఫోటోలను అందజేశారు. ఈ సందర్భంగా సతీష్, పాఠశాల ప్రధానోపాధ్యయులు మాట్లాడారు. కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీచరణ్‌కి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బిజెపి మండల అధ్యక్షులు దాచేపల్లి నరసింహా, ఫౌండేషన్ సభ్యులు పంగ ఈశ్వర్, పొలగొని శ్రీకాంత్, లింగస్వామి, గిరి, స్థానికులు జగన్, నాంపల్లి శంకర్, కొండల్ జగన్ గౌడ్ పాల్గొన్నారు.

తిరుమలగిరిసాగర్: గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ వీరశేఖర్, తాహసిల్దార్ కార్యాలయంలో ఎంఆర్ఓ అనిల్ కుమార్, మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ మల్లీశ్వర్, కెజిబివిలో ఎస్ఓ కవిత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కె శ్రీనివాస్, గాంధీ విగ్రహం వద్ద మిట్టపల్లి శివకుమార్ ,ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ జాతీయ జండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కాంసాని సాంబశివారెడ్డి అల్లి పెద్దిరాజు పాల్గొన్నారు.

మర్రిగూడ: మండలంలోని పలు ప్రభుత్వ,ప్రైవేట్ కార్యాలయాలలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.పోలీస్ స్టేషన్ లో సీఐ నవీన్ కుమార్,తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ తారక రామన్,ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మున్నయ్య,పలు కార్యాలయాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో సంబంధిత అధికారులు, నాయకులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కృష్ణారెడ్డి, పలు శాఖల,అధికారులు సిబ్బంది, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి: 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలను మండలంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయంలో, పాఠశాలల్లో, గ్రామపంచాయతీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ పుష్పలత, మండల పరిషత్ కార్యాలయంలో ఎండిఓ శారదా దేవి, పోలీస్ స్టేషన్లో ఎస్సై డి వెంకటేశ్వర్లు, కో-ఆపరేటివ్ సొసైటీలో చైర్మన్ జడ రాములు యాదవ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సుచరిత జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

రావులపెంట వాసికి" ఇంటింటా ఇన్నోవేటర్" అవార్డు

మండలంలోని రావులపెంట గ్రామానికి చెందిన కోట నవీన్ 2025 సంవత్సరానికి టి జీఐసీ అందించిన "ఇంటింటా ఇన్నోవేటర్" అవార్డు పొందాడు. ఈ సందర్భంగా ఆదివారం గ్రామస్తులు అభినందించి సన్మానించారు. తెలంగాణ ప్రభుత్వం టిజిఐసి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ ఇస్తున్న అవార్డు గ్రామానికి చెందిన వ్యక్తికి రావడం సంతోషమన్నారు. ఐదు లక్షల రూపాయల ఖర్చు గల డ్రోన్ స్ప్రేయర్ కు బదులుగా 50 వేల రూపాయలతో వ్యవసాయ డ్రోన్స్ స్ప్రేయర్ ను ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామ్ రెడ్డి ,గ్రామస్తులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, శ్రీరామ్ రెడ్డి, సతీష్ రెడ్డి, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, తరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరుఎం : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవికుమార్,ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాములునాయక్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ కృష్ణయ్య, మానవ వనరుల కేంద్రంలో ఎంఈఓ కే.మహాదవరెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వంశీకృష్ణ, విద్యుత్ కార్యాలయంలో ఏఈ ప్రవీణ్, గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి తుమ్మల ఆనంద్ కుమార్, ఉపాధిహామీ కార్యాలయంలో ఏపీవో రమేష్,వెలుగు కార్యాలయంలో ఏపీఎం పకీరయ్య,పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మెన్ జిల్లాల శేఖర్‌రెడ్డి కాంగ్రెస్, బీఆర్ఎస్,బీజేపీల కార్యాలయంలో పార్టీల మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,బీసు చందర్‌గౌడ్, గజరాజ్ కాశీనాథ్ పాల సంఘం కార్యాలయంలో చైర్మెన్ నరాల బుచ్చిరెడ్డి గౌడ, కురుమ, రజక సంఘంల కార్యాలయంలో అధ్యక్షులు పంజాల నరసయ్యగౌడ్, మజ్జిగ రాంబాబు, ఎలిమినేటి మురళీకృష్ణ నేతాజీ, శివాజీ యువజన కార్యాలయాల్లో అధ్యక్షులు ప్రతి కంఠం శంతన్ రాజు ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్ ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షులు కోరే అయ్యాలం జడ్.పి.హెచ్.ఎస్,పిఎస్, సరస్వతి,బ్రిలియంట్ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు కే మహాధవరెడ్డి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి దేవాలయ కమిటీ చైర్మన్ గుండెగాని ఐలయ్య పిఏసిఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి అఖిలపక్ష నాయకులు యాస ఇంద్రారెడ్డి, కోరె బిక్షపతి,దొంతరబోయిన భాస్కర్, బొబ్బల ఇంద్రారెడ్డి, పోతగాని మల్లేశం, పంజాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూరు: మండలకేంద్రంలోని గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు తహసీల్దార్ కార్యాలయంలో శాంతిలాల్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఇందిర,వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారిణి రమాదేవి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మోజస్ రాజ్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై నాగుల ఉపేందర్ ప్రభుత్వ గురుకుల బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్ జ్యోతి, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో రమేష్, మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణ విద్యార్థులు దరించారు. అన్ని గ్రామ పంచాయతీ, అంగన్వాడీ,ప్రైమరీ స్కూల్లలో, పశు వైద్య ఆరోగ్య కేంద్రంలో ఎగరవేయగా, ప్రెస్‌క్లబ్,వివిధ పార్టీల నాయకులు కులసంఘాలు, కార్మిక సంఘాలు జాతీయ జెండావిష్కరణను మండల మండలకేంద్రంలో ఎగురవేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 4 సంక్షేమ పథకాలను ప్రారంభించారు మోటకొండూర్ మండలం కదిరేణి గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు 137 దరఖాస్తులు రాగా 21 మంది అర్హులుగా, రేషన్ కార్డులు 101 మంది దరఖాస్తులు చేసుకోగా 38మంది అర్హులు గా , రైతులకు రైతు భరోసా, 265 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 10 మంది ,తదితర లబ్ధిదారులకు మంజూరి చేసి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శాంతిలాల్, ఎంపీడీఓ ఇందిర, రెవెన్యూ సిబ్బంది వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆత్మకూరు ఎం



పేద ప్రజల అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడమే రాష్ట్ర ప్రభుత్వ దేహమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నాలుగు సంక్షేమ పథకాలను ఆదివారం మండలంలోని తిమ్మాపురం గ్రామంలో ఆయన ప్రారంభించి, లబ్దిదారులకు మంజూరు ఉత్తర్వుల పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో 1629.11 ఎకరాలకు 570 మంది రైతులకు రైతు భరోసా, 22 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,32 మందికి కొత్త రేషన్‌కార్డులు, 11 మంది పేర్లను రేషన్ కార్డులు నమోదు, 66 మందికి ఇందిరమ్మ ఇండ్లు, నాలుగురికి ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉత్తర్వులను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వనం రాజారాం, తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో రాములునాయక్,ఎంఏఓ అపర్ణ, ఏపీఓ రమేష్,గ్రామ ప్రత్యేక అధికారి సునీల్,డిప్యూటీ తహసీల్దార్ సఫియోద్దీన్, ఆర్ఐ మల్లికార్జునరావు, ఏఈఓ మనిషా, ఇన్‌చార్జి ఎంపీవో లోకేశ్వర్‌రెడ్డి మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలంగౌడ్, జెడ్పీటీసీ నరేందర్‌గుప్తా, పీఏసీఎస్ డైరెక్టర్ నోముల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలలో విజేతలకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం పటేల్‌గూడెంలోని ప్రాథమిక పాఠశాలలో ఆదివారం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. బీఆర్ఎస్వీ నియో జకవర్గ ప్రధాన కార్యదర్శి బండ జహంగీర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు వెంటిక మధు యూత్ అధ్యక్షులు ఏవితే శ్రీశైలం బండ రమేష్, కట్టె గుమ్ముల లక్ష్మారెడ్డి, మామిడాల నాగరాజ్, తాడూరి గణేష్, బీమగని సాయి, గ్యార నరేష్, మామిడాల భాస్కర్, వట్టిపల్లి శ్రీను, గ్యార రాజు, తదితరులు పాల్గొన్నారు.

రవితేజ మృతదేహానికి నివాళులు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

కొయ్యలగూడెం గ్రామానికి చెందిన కొయ్యడి రవితేజ గౌడ్ అమెరికాలో దుండగుల కాల్పుల్లో మృతి చెందారు.ఆదివారం రవితేజ మృతదేహానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ వేర్వేరుగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధక్షులు కైరంకొండ అశోక్ మాజీ సర్పంచులు గడ్డం నరసింహ, మాచర్ల కృష్ణ, జిల్లా పాండు, కంది లక్ష్మారెడ్డి, బాలరత్నం, నరేష్, సోమశేఖర్ ,శేఖర్, రమాశంకర్,భాస్కర్ పాల్గొన్నారు.

వాడ వాడలా గణతంత్ర దినోత్సవ వేడుకలు


తిరుమలగిరి...

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ హరిచంద్ర ప్రసాద్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో హసిం, వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి దివ్యలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ రాజేష్ ,సీనియర్ అసిస్టెంట్ చారి, ఆర్ఐ ప్రదీప్ అధికారులు పాల్గొన్నారు.

మండల పరిధిలోని ఏపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో ఫ్యూషన్ ఫైనాన్స్ ఆధ్వర్యంలో 150 మంది విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం ఉచితంగా బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి బాషిత్, మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు పాఠశాలలో ఏర్పాటు చేసి విద్యార్థులకు తోత్పాటు అందించాలని నిర్వాహకులనీ కోరారు. ఫ్యూసిన్ ఫైనాన్స్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఫ్యూషన్ ఫైనాన్స్ రీజినల్ మేనేజర్ జ్ఞానేశ్వర్, డివిజన్ మేనేజర్ గడ్డం విజయ్ కుమార్, సూర్యాపేట బ్రాంచ్ మేనేజర్,గండమల్ల వెంకన్న, లోన్ ఆఫీసర్లు, శ్రీధర్, నాగరాజు, వెంకటేష్, శ్రవణ్ రాజ్, పవన్, నిఖిత, మనోహర్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి: గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయంలోను ప్రయివేట్ పాఠశాలల్లోనూ జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ జై శ్రీనివాస్, పోలీస్ స్టేషన్లో ఎస్సై సిహెచ్ బాలకృష్ణ, విద్యుత్ అధికారి శ్రీకాంత్, ఏవో గణేష్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీ ఓ గోపి, పశు వైద్యాధికారి అర్జున్ డాక్టర్ నగేష్, అధికారులు ఏపిఎం మల్లేష్, ఉపేందర్, ఏఈవోలు సత్యం శోభారాణి ఎం ఈ ఓ బాలునాయక్ వివిధ శాఖల అధికారులు జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మునగాల:మండలంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలనుఅధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసీల్దారు.ఎంపి డిఓ కార్యాలయాల్లో తాహసీల్దా రు వలిగొండ ఆంజనేయులు.ఎం పిడిఓ రమేష్ దీన్ దయాళ్ జాతీ య జండాలను అవిష్కరించారు. పోలీసు స్టేషన్లో ఎస్ఐ బి.ప్రవీణ్ మార్,ఆకుపాముల.కొక్కిరేణి. మునగాల. తాడువాయి పిఎసిఎ స్ లో సంఘ చైర్మన్లు వల్లపురెడ్డి రామిరెడ్డి, చందా చంద్రయ్య, కం దిబండ సత్యనారాయణ,తొగరు రమేష్,ట్రినిటి హైస్కూల్లో డైరెక్టర్ జానికి వనజ,ప్రిన్సిపాల్ జాకబ్ రా జ్,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సై దయ్య గౌడ్,ఎంఈఓ పిడతల వెం కటేశ్వర్లు,మునగాల పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ ఆయా కా ర్యాలయాల ముందు జండా ఎగుర వేశారు.

మోతె: ఘనంగా గణతంత్ర దినోత్సవం మండలంలో అన్ని గ్రామాలలో కార్యాలయల ముందు మామిళ్లగూడెం శ్రీ వెంకటేశ్వర మండల కేంద్రంలో హైదరాబాద్ పాఠశాలలొ ఆదివారం గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆ పాఠశాలలో విద్యార్థులకు క్రీడలు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల కరస్పాండెంట్ స్ ఎండి జన్మియా నాగేశ్వరరావు ధన మూర్తి వెంకటేశ్వర్లు టిఆర్ఎస్ మండల అధ్యక్షులు శీలం సైదులు బొడ్డు శీను పాఠశాలల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

ఆలస్యంగా వచ్చిన తహసీల్దార్

రిపబ్లిక్ దినోత్సవానికి మోతె తహసీల్దార్ సంఘమిత్ర ఆలస్యంగా హాజరైనారు. ఎంపీడీవో కార్యాలయం ముందు వెలుగు కార్యాలయం ముందు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. తహసీల్దార్ లేటుగా రావడంతో అక్కడ ఉన్న అన్ని శాఖల సిబ్బంది ఇబ్బంది పడుతూ విసుక్కునట్లు కనిపించింది. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలో ఎంపీడీవో ఆంజనేయులు, ఏపిఎం వెంకయ్య, పోలీస్ స్టేషన్లోఎస్సై రాఘవేంద్రారెడ్డి, ఏపీవో నగేష్ ఆ రైలు నిర్మల మన్సూర్ అల్లి టిఏలు ఈసీలు ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

చివ్వేంల: మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కృష్ణయ్య ఆయన కార్యాలయంలో జెండా ఎగురవేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. మండల పోలీస్ స్టేషన్ లో ఎస్సై మహేశ్వర్ జెండా ఎగురవేశారు. కార్యాలయంలో ఎంపీడీఓ సూపరిండెంట్ లక్ష్మి, పిఎసిఎస్ కార్యాలయంలో సీఈఓ శ్రీనివాస్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి దివ్య, వివిధ కార్యాలయాలల్లో అధికారులు జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో అధికారులు వెంకటేశ్వర్లు, ఆర్ఐలు శ్రీనివాస్, శ్రావణి, ఏపీఓ నాగయ్య, ఎంపీవో దయాకర్, శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమలగిరి: మండలం మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం వివిధ కార్యాలయాల్లో మరియు పలు సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి . కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే మందుల సామేలు,టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సంకేపల్లి రఘునందన్ రెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ , తాసిల్దార్ కార్యాలయంలో హరి ప్రసాద్ , మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో లాజర్, జర్నలిస్టుల ఆధ్వర్యంలో సుంకరి సుధీర్, మల్లెపాక కృష్ణ అదేవిధంగా పలు సంఘాల ఆధ్వర్యంలో, కళాశాలల్లో, పాఠశాలల్లో మోడల్ స్కూల్లో సంజీవ్ కుమార్, హైస్కూల్లో దామెర శ్రీనివాస్, ఉషశ్రీ కళాశాలలో పాల బిందెల శ్రీనివాస్, తిరుమల కళాశాలలో హయగ్రీవమూర్తి, జాతీయ జెండా ఆవిష్కరణ గావించారు. పాఠశాలలో విద్యార్థులు ప్రత్యేక అలంకరణతో స్వాతంత్ర నాయకులుగా వచ్చి అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారత పౌరులందరికీ సమాన హక్కులు కల్పిస్తూ రూపొందించుకున్న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన ఈ రోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని, ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎల్సోజు నరేష్, సుంకరి జనార్ధన్, పేరాల వీరేష్, ధరావత్ జుమ్మిలాల్, పత్తేపురం సుధాకర్, కందుకూరి లక్ష్మయ్య, విలేకరుల సమక్షంలో బైరబోయిన వెంకటేశ్వర్లు, సుధీర్, శ్రీనివాస్, గంగాధర్, రాజు, భాస్కర్ పాఠశాల ఉపాధ్యాయులు మండల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల: ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నేరేడుచర్ల పట్టణ మండల పరిధిలో వివిధ ప్రభుత్వ ప్రవేట్ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై రవీందర్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఏ అశోక్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో కార్యదర్శి టీ సన్నీ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సోమసుందర్ రెడ్డి తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సురగి సైదులు గౌడ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జాతీయ గీతాలాపనతో, విద్యార్థుల జాతీయ నినాదాలతో పట్టణమంతా పండుగ వాతావరణం నెలకొన్నది. ఆయా కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, వైస్ చైర్మన్ అలక సరిత సైదిరెడ్డి, కౌన్సిలర్లు కొనతం చిన్న వెంకటరెడ్డి నూకల సుగుణమ్మ రణపంగ నాగయ్య బైరెడ్డి జితేందర్ రెడ్డి సాయిరాం ఎస్కే భాషా ఎస్కే షహనావాజ్ వేమూరి నాగవేణి కుంకు సులోచన ధూళిపాల ధనుంజయ నాయుడు బాల వెంకటేశ్వర్లు ఆకారం వెంకటేశ్వర్లు పుర ప్రముఖులు పోలా విశ్వనాథం రాచకొండ రామకోటేశ్వరరావు తాళ్లూరి రమేష్ మరియు పట్టణ ప్రజలు అధికారులు నాయకులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సురగి సైదులు గౌడ్ జాతీయ జెండా ఎగరవేశారు.

తిరుమలగిరి: తిరుమలగిరి మండల కేంద్రంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుమలగిరిలో మాల మహానాడు కమిటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ అధ్యక్షులు గంట లక్ష్మణ్ జెండా ఆవిష్కరించారు.సూర్యాపేట జిల్లా కో కన్వీనర్ గంట యాకూబ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రెండు సంవత్సరాల ,11 నెలల, 18 రోజులు ఎంతో కష్టపడి భారత రాజ్యాంగ రాయడం జరిగిందన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు జనవరి 26న అన్నారు గణతంత్ర దినోత్సవం రాజ్యాంగ రచన నిర్మాణంలో అంబేద్కర్ చేసిన కృషిని మరువలేమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల అధ్యక్షుడు గంట సందీప్, గౌరవ సలహాదారులు మద్దెల ప్రభుదాస్, కాటమల్ల మాణిక్యరావు, గంట సాలమన్, సభ్యులు బాబు, సోమయ్య, ఉప్పలయ్య, జీవరత్నం, పవన్, శ్రీకాంత్, రాజు, ప్రవీణ్,ప్రేమ్,రంజిత్, రూబేన్,జాన్ నరసయ్య, సైదులు,ప్రశాంత్, శ్రావణ్, మహిళా సభ్యులు, కాటమల్ల సుకన్య, కవిత,సంతోష,పుష్ప, కవిత, శైలజ, వసంత,మనిషా, కర్ణ, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి: మండలంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రభుత్వ ప్రైవేటు సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ బండ కవిత, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో సరోజ పోలీస్ స్టేషన్లో ఎస్సై చలి కంటి నరేష్, సర్వారం గ్రామంలో పంచాయతీరాజ్ ఏఈ కళ్యాణ్, విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయంలో ఏఈ గన్న సాయి, సంఘ బంధం కార్యాలయంలో ఏపీఎం శ్రీనివాస్, ఎం ఆర్ సి కార్యాలయంలో మండల విద్యాధికారి చత్రునాయక్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నరేష్, కీతవారిగూడెంలో ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, కస్తూర్బా పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ శైలజ, గడ్డిపల్లిలోని మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ ప్రసన్నకుమారి, గ్రేటర్ వాసవి క్లబ్ కార్యాలయం ఎదుట మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్, అధ్యక్షులు గెల్లి సతీష్ కుమార్, కృషి విజ్ఞాన కేంద్రంలో కెవికె ఇంచార్జ్ నరేష్, పశువుల ఆసుపత్రిలో అశోక్, వైద్యాధికారి రవి జాతీయ జెండాను ఎగరవేశారు. వీరితోపాటు మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలు పాఠశాలలు ప్రైవేట్ సంస్థలలో సంబంధిత కార్యదర్శులు ఉపాధ్యాయులు తదితరులు జాతీయ జెండాను ఎగరవేశారు.

మఠంపల్లి: మండలంలో ప్రభుత్వ కార్యాలయంలో,పాఠశాలలో, ప్రైవేటు సంస్థల్లో ఆదివారం ఘనంగా రిపబ్లిక్ డే ఉత్సవాల నిర్వహించారు. ఈకార్యక్రమంలో తాసిల్దార్ మంగ రాథోడ్,ఎంపీడీవో శ్రీనివాస్,ఎస్ ఐ పి బాబు తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి: 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను తుంగతుర్తి మండల కేంద్రంలో పాటు పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాలను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ గొప్పతనాన్ని,స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు ఆవశ్యకతను వక్తలు వివరించారు. తుంగతుర్తి తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దయానంద్, తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టు కార్యాలయంలో ఇన్చార్జి సివిల్ జడ్జి రజిత గోపు,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శేష్ కుమార్,పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, రైతు సేవ సహకార సొసైటీ కార్యాలయంలో సింగిల్విండో చైర్మన్ గుడిపాటి సైదులు,వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఇన్చార్జి ఏ డి ఏ బాలకృష్ణ. పంచాయతీరాజ్ డిఇ లింగా నాయక్, మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం రాంబాబు, ఉపాధి హామీ కార్యాలయంలో ఏపీవో కృష్ణ, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ బోయిని లింగయ్య, ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ నిర్మల్ కుమార్,పశు వైద్యశాలలో రవి ప్రసాద్, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ సురేందర్, ఎక్సైజ్ కార్యాలయంలో సిఐ రజిత, సిడిపిఓ కార్యాలయంలో సిడిపిఓ శ్రీజ, ఎస్ టి ఓ కార్యాలయంలో విద్యాసాగర్,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రాజా మోహన్ రావు, ప్రభుత్వ బాలుర బాలికల జిల్లా పరిషత్ పాఠశాలలో హెడ్మాస్టర్లు కవిత, ప్రవీణ్ కుమార్, గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా వివిధ రాజకీయ మండల పార్టీ కార్యాలయంలో ఆయా పార్టీల మండల అధ్యక్షులు, యువజన సంఘాల అధ్యక్షులు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలతో పాటు గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.


మోతె

చిలుకూరు: గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం మండలంలో ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శి షరీఫుద్దీన్ పశువుల హాస్పిటల్ లో డాక్టర్ వీరారెడ్డి సహకార సంఘం లో సీఈవో చిలువేరు లక్ష్మీనారాయణ గ్రంథాలయంలో అధికారి సర్వయ్య జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో హెచ్ఎం కరుణాకర్ రెడ్డి వ్యవసాయ శాఖ కార్యాలయంలో అధికారి శ్రీధర్ ఎంపీడీవో కార్యాలయంలో ఇన్చార్జి ఎంపీడీవో జగదీష్ తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ధ్రువ కుమార్ మండలంలోని 17 గ్రామాలలో పంచాయతీ కార్యదర్శిలు జాతీయ జెండాలను ఎగరవేసే ఘనంగా నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు గ్రామాలలోని వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్:పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో మరియు పాఠశాలలో కళాశాలలో పార్టీ కార్యాలయాలలో ఆయా విభాగాల అధిపతులు జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా గణతంత్ర వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం సిద్ధించడానికి కృషి చేసిన మహానేయుల జీవిత విశేషాలను చరిత్రను పోరాటాలను వివరించారు స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో శ్రీనివాసులు తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ నాగార్జున్ రెడ్డి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో లావణ్య మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి పోలీస్ స్టేషన్లో ఎస్సై ముత్తయ్య ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ నాగార్జున రెడ్డి విద్యుత్ శాఖ డీఈ కార్యాలయంలో డి ఈ వెంకట కృష్ణయ్య ఏయి కార్యాలయంలో రాంప్రసాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి తన్నీరు మల్లికార్జున్ టిఆర్ఎస్ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు బెల్లంకొండ అమర్ మరియు అన్ని అసోసియేషన్లలోను జెండాను ఎగురవసి దేశభక్తుల మం

కేతపల్లి : కేతేపల్లి మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయంలో, వివిధ పాఠశాలల్లో పరిశ్రమలయందు స్వచ్ఛంద సంస్థలలో 76వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఆదివారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. సందర్భంగా కేతేపల్లి తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఎన్ మధుసూదన్ రెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బి శ్రీనివాసరావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అర్చన పశు వైద్య వైద్యశాలలో డాక్టర్ నవజీవన్ పిఎసిఎస్ కార్యాలయంలో సీఈఓ వడ్డే నరసయ్య పోలీస్ స్టేషన్ లో ఎస్సై శివతేజ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. సందర్భంగా పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు.

చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శేఖర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయం ముందు కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి వ్యవసాయ కార్యాలయం ముందు వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, బాలికల గురుకుల పాఠశాల ముందు ప్రిన్సిపల్ సరోజమ్మ వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ముందు కార్యదర్శి రవీందర్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి ముందు డాక్టర్ అలివేలు, కాంగ్రెస్ కార్యాలయం ముందు డాక్టర్ రావుల మాధవరెడ్డి, ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల ముందు ప్రధానోపాధ్యాయులు కరస్పాండెంట్స్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వివిధ పార్టీల నాయకులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు. చౌటుప్పల్లో ఆర్డీఓ కార్యాలయం ముందు జెండా ఆవిష్కరిస్తున్న శేఖర్‌రెడ్డి చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయం ముందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కమిషనర్ నర్సింహరెడ్డి

నవతెలంగాణ

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ర్యాకల శ్రీనివాస్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో కురుమ సంఘం కార్యాలయంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు, కురుమ యువ చైతన్య జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ కురుమఆధ్వర్యంలో 76 వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని, జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం. ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే ఎన్నుకొనేలా.. ప్రజాస్వామ్య వ్యవస్థ అమల్లోకి వచ్చిన శుభదినం నేడు. రాజ్యాంగ రూపకర్తలను స్మరించుకుంటూ, యాదాద్రి జిల్లా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాజ్‌పూర్ గ్రామ శాఖ కురుమ సంఘం నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో ఇటీవల మరణించిన తోట సిద్దయ్య కుటుంబానికి బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కంతుల శంకర్ ఆదివారం కుటుంబాన్ని పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.50 కిలోల బియ్యన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు వడ్డమాను నరేందర్, ఎగిడిసిద్ధులు, ఎండి మక్సూద్, భాను, సాయి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకే సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-రామన్నపేట

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందిస్తుందని ఎవ్వరు కూడా ఆందోళన చెందవద్దని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. ఆదివారం మండలంలోని ఉత్తటూరు గ్రామంలో లబ్ధిదారులకు మంజూరైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ ఆందోళనకు, అపోహలకు గురి కావద్దన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, తహసీల్దార్ లాల్ బహదూర్, భూక్యా యాకూబ్‌నాయక్, నాయకులు గంగుల వెంకట రాజ రెడ్డి, మందడి ప్రభాకర్‌రెడ్డి, గుత్తా నరసింహారెడ్డి, ఎండి రేహాన్, గోదాస్ పృథ్వీరాజ్, జెట్టి బాలమల్లయ్య, ఎండి అక్రమ్, ఎర్ర శేఖర్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

రైతాంగం పండించిన పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు గిట్టుబాటు ధర కల్పించాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) జాతీయ కమిటీ పిలుపులో భాగంగా ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ అధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ ఎస్‌వి కాలేజీ నుండి ప్రారంభమై పాత బస్టాండ్,పోస్ట్ ఆఫీస్, పూల సెంటర్, నల్లాలబావి, వాణిజ్య భవన్, కొత్త బస్టాండ్ మీదుగా కుడకుడ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నో వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కేంద్ర బిజెపి ప్రభుత్వం, ప్రజా సమస్యలను రైతాంగ సమస్యలను పూర్తిగా విస్మరించింది అని ఆయన ఆరోపించారు. ఎ ఈ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేంతవరకు ఉద్యమాలు కొనసాగుతాయని ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు కారింగుల వెంకన్న,పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పేర్ల నాగయ్య, డివిజన్ కమిటీ సభ్యులు ఎస్కే.సయ్యద్, పార్టీ పట్టణ కార్యదర్శి గులాం హుస్సేన్, టియుసీఐ జిల్లా నాయకులు చిత్తాలూరి లింగయ్య, గొగుల వీరబాబు,పుప్పాల అంజయ్య, కట్ట రమేష్, శేషగిరి, మోహన్, రాజేష్, ప్రసాద్,కల్పన, లక్ష్మి, గౌరమ్మపద్మ ప్రవీణ్,రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేగంగా గ్రామాల అభివృద్ధి

నవతెలంగాణ-పాలకీడు

జిల్లా మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి సారథ్యంలో గ్రామాలు వేగవంతంగా అభివృద్ధి చెందుతున్నాయని పాలకవీడు మాజీ ఎంపిపి భూక్యా గోపాల్ అన్నారు. ఆదివారం పాలకవీడు మండల కేంద్రంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నుండి మంజూరైన రూ 15 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు పనులను, కాంగ్రెస్ నాయకులు బైరెడ్డి జితేందర్ రెడ్డి, మీసాల ఉపేందర్ లతో కలసి ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాలకవీడు మండలానికి ఇప్పటికే 400 కోట్ల రూపాయలు వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరి చేయించారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుర్రీ చంద్రయ్య, మీసాల రత్నం, నాగరాజు, మారయ్య, గోపి, ఉపేంద్రయ్య పాల్గొన్నారు.

రైతు ధర్నాను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-అర్వపల్లి

నల్గొండ జిల్లా కేంద్రంలో క్లాక్ టవర్ సెంటర్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే రైతు మహాధర్నాను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు దావుల వీరప్రసాద్ యాదవ్, మండల అధ్యక్షులు గుండగాని సోమేష్ గౌడ్‌లు పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలోవారు మాట్లాడుతూ ఇట్టి మహాధర్నా కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నారని మండల రైతులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు పొట్టేపాక సైదులు,కోటమర్తి మల్లయ్య,వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు ఓర్సు వెంకన్న, సంపతి కిరణ్, లింగంపల్లి రవీందర్, కడారి నరేష్, నాయకులు బైరబోయిన పెద్దయ్య, బోయిల్ల తిరుమల్, నిమ్మల యాదయ్య, కలకోట్ల శైలెందర్, మాదగాని వెంకన్న,యాగానందం, లోడంగి నాగరాజు, అంకిరెడ్డి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

పండుగలా ప్రారంభమైన నాలుగు పథకాలు

- 71 గ్రామపంచాయతీలో గ్రామ సభలలో పత్రాల అందజేత
- సూర్యాపేటలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- నల్లగొండలో ప్రత్యేక అధికారి అనితా రామచంద్రన్
- కలెక్టర్ ఇలా త్రిపాఠి
- భువనగిరిలో కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రారంభిస్తున్న రైతు భరోసా ఇందిరాఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డుల పంపిణీకి సంబంధించిన అర్హత పత్రాలను ఆదివారం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పండుగల 71 గ్రామపంచాయతీలో గ్రామ సభల ద్వారా ప్రారంభమయ్యాయి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాదులో ప్రారంభించిన అనంతరం . ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొదటగా గ్రామసభలో సీఎం ఉపన్యాసం వినిపించిన అనంతరం నాలుగు పథకాలను లాంచనంగా ప్రారంభించే ప్రక్రియ కొనసాగింది. సూర్యాపేట జిల్లాలో.రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ అలాగే జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరావు.. ఆదివారం సూర్యాపేట మండలం, కె టి అన్నారం గ్రామంలో సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్తో కలిసి ప్రారంభించారు. నల్లగొండ జిల్లాలో గుండ్లపల్లి గ్రామంలో. రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ,నల్గొండ జిల్లా నోడల్ అధికారి అనితా రామచంద్రన్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి లబ్ధిదారులకు అర్హత పత్రాలను అందజేశారు యాదాద్రి. భువనగిరి జిల్లాలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు నాలుగు పథకాలకు సంబంధించిన అర్హత పత్రాలను లబ్ధిదారులకు అందజేసి ప్రారంభించారు.

నల్లగొండ జిల్లాలో నాలుగు పథకాలకు అర్హులైన లబ్ధిదారుల వివరాలు.

అర్హులైన లబ్ధిదారుల వివరాలు.

రైతు భరోసా.... 35,568, రేషన్ కార్డు లు... 4900, ఇందిరమ్మ ఇల్లు... 4677, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా...713, యాదాద్రి భువనగిరి జిల్లా లో నాలుగు పథకాల కు అర్హులైన లబ్ధిదారుల వివరాలు., రైతు భరోసా.... 8961, రేషన్ కార్డు లు... 910, ఇందిరమ్మ ఇల్లు... 1144, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా...324,సూర్యాపేట జిల్లాలో నాలుగు పథకాలకు అర్హులైన అర్హులైన లబ్ధిదారుల వివరాలు.అర్హులైన లబ్ధిదారుల వివరాలు.రైతు భరోసా.... రైతు భరోసా పథకం కింద 29,352 మంది రైతులకు 26 కోట్ల 73 లక్షలు అందజేయడం జరిగింది, రేషన్ కార్డు లు... 2350 మందికి అందజేయడం జరిగింది. ఇందిరమ్మ ఇల్లు... 4,140 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయడం జరిగింది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా...1458 మందికి మంజూరి పత్రాలు అందజేయడం జరిగిందని సంబంధిత శాఖ ఆదికారులు తెలిపారు.

అంతా రహస్యం మొక్కుబడిగా గ్రామసభలు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ఇందిరమ్మ గ్రామ కమిటీలు,లబ్ధిదారుల ఎంపిక అంతా రహస్యమే.గృహజ్యోతి, గ్యాస్ సిలిండర్,ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా,రుణమాఫీ వంటి పథకాలు పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం.గ్రామాల జాబితా కలెక్టర్ లాగిన్ లోనే.ప్రభుత్వం,జిల్లా అధికారులకు అవసరమైతే తప్ప స్థానిక అధికారులకు డౌన్‌లోడ్ కాని పరిస్థితి..ఏ సమాచారం అడిగినా చేతులెత్తెస్తున్న అధికారులు..ఆరు గ్యారంటీలు అర గ్యారంటీలుగా అమలవుతున్నాయి.ఇది ప్రజా ప్రభుత్వం పనితీరు.ఆరు.గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అర గ్యారంటీల పథకం ప్రభుత్వంగా మారిపోయిందని ప్రజలు విమర్శిస్తున్నారు. నూతన ప్రభుత్వం ప్రమాణస్వీకారం రోజు ప్రకటించిన ఉచిత బస్సు ప్రయాణ పథకం కొన్ని నెలలు సంపూర్ణపదకంగా కొనసాగినప్పటికీ ప్రత్యేక బస్సుల పేరుతో సగానికి కుదిరించబడ్డద నే విమర్శలు వినిపిస్తున్నాయి.76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా లబ్ధిదారుల ఎంపికలో అధికారులు అధికార పార్టీ నాయకులు అత్యంత గోప్యంగా వ్యవహరించినట్లు ప్రజల ఆరోపిస్తున్నారు.ఆరు గ్యారంటీల పథకం అమలు కోసం ప్రభుత్వం ప్రజా పాలన నిర్వహించింది.ప్రజా పాలనలో సుమారుగా మండల ప్రజల నుంచి ఇందిరమ్మ ఇండ్ల కోసం 3800ల మంది,రేషన్ కార్డుల కోసం13648 మంది దరఖాస్తు చేసుకున్నారు.లబ్ధిదారుల ఎంపిక గ్రామ సభల్లో ఆమోదం పొందాల్సి ఉంది.అందుకు ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామ సభలు నిర్వహించిన ప్రభుత్వం,అధికారులు అత్యంత గోప్యంగ వ్యవహరించినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. రాజకీయాలకతీతంగా లబ్దిదారుల ఎంపిక జరగాల్సి ఉంది.అర్హుల జాబితా చదవకుండా గోప్యంగా వ్యవహరించారు. కనీసం అర్హుల జాబితాను ప్రదర్శించలేదంటున్నారు.గ్రామంలో ఏయే పథకానికి ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు. అందులో అర్హులు ఎవరు అనర్హులు ఎవరు తేల్చాల్సిందిఅక్కడే కానీ అధికారులు అందుకు విరుద్ధంగా వివరించారని విమర్శలు వినిపిస్తున్నాయి.గ్రామసభలో మొత్తం దరఖాస్తు దారుల జాబితాను చదివి సమయాన్ని వృధా చేశారని ప్రజలు ఆరోపిస్తున్నారు.గ్రామసభలు మొక్కుబడి కోసమే నిర్వహించారని ఆఖరకు ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు చూపించిన వ్యక్తులకే మంజూరు అవుతాయని ఆందోళన ప్రజల్లో నెలకొంది.వస్తే మొదటి రావాలి లేదంటే వస్తాయో రావో అనే ఆందోళన ప్రజల్లో నెలకొంది.ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి కింద జీరో కరెంట్ బిల్లు,రూ.2 లక్షల రుణమాఫీ,రైతు భరోసా వంటి పథకాలు పూర్తిస్థాయిలో అమలు కాకపోవడంతో ప్రజల ఆందోళనకు తావిస్తుంది.మొదటి విడత మంజూరయ్యే జాబితాలో తాము లేకుంటే తిరిగి వస్తాయో ..రావో అనే ఆందోళన ప్రజల్లో నెలకొంది.



స్వర్ణకార సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షులు కొండపర్తి బాలాచారి

నవతెలంగాణ-రామన్నపేట

రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణకారుల సంక్షేమం కోసం సంక్షేమబోర్డును ఏర్పాటు చేయాలని స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షులు కొండపర్తి బాలాచారి, జిల్లా ఉపాధ్యక్షులు కన్నెకంటి వెంకటేశ్వరాచారి కోరారు. ఆదివారం మండలకేంద్రంలోని జీఆర్ఎం ఫంక్షన్‌హాల్‌లో ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, తమిళనాడు తరహాలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వారు కోరారు. స్వర్ణకారుల ఆత్మహత్యలు నివారించాలని, ఆత్మహత్యలు చేసుకున్న ఒక్కొక్క కుటుంబానికి ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, 50 సంవత్సరాలు దాటిన ప్రతి స్వర్ణకారునికి ఒక్కరికి 5 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, 272 జీవో అమలు సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వద్ద పెండింగులో ఉన్న ఫైవ్ మేన్ కమిటీ రిపోర్ట్స్ ను యధాతథంగా అమలు చేయాలని, కార్పొరేట్ నగల షాపుల మూలంగా ఉపాధి కోల్పోతున్న స్వర్ణకారులకు తక్షణ సహాయంగా 10 లక్షల రూపాయలు ఎలాంటి షరతులు లేకుండా పావలా వడ్డీకే రుణాలు మంజూరు చేయాలని, నిరుపేద స్వర్ణకార కుటుంబాలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొండూరు సంతోష్ కుమార్‌చారి, కోశాధికారి తంగెళ్లపల్లి గిరీధరాచారి, నాయకులు వెల్దుర్తి రఘునాథ్, చెల్లేటి గోవర్ధన చారి, కన్నెకంటి దాసోజు సంపూర్ణచారి, చెల్లేటి పాండురంగాచారి, రవీంద్ర చారి, విఠలాచారి, సిద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.